


తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం


## స్టేట్ రౌండప్

STATE ROUNDUP





## వైభవంగా జరిగిన ప్రీమియర్ ఎనర్జీస్ సమర్పణ

- లక్ష్మీ మంచు టీచ్ ఫర్ చేంజ్ వార్షిక నిధుల సేకరణ కార్యక్రమం
- షో స్టాపర్‌గా షో కు నూతనోత్సాహం తీసుకువచ్చిన రియా చక్రవర్తి


2లో




# భానుడి భగభగ

### ఉదయం 10 నుంచి దంచికొడుతున్న ఎండలు

- రోజురోజుకు పెరుగుతున్న టెంపరేచర్
- ఉమ్మడి జిల్లాలో 39 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు
- మునుముందు మరింత పెరగే చాన్స్
- నీళ్లు అధికంగా తీసుకోవాలి
- నిమ్మరసం, కొబ్బరి నీళ్లు తాగితే మంచిది
- మధ్యాహ్నం సమయంలో ఎండకు బయటకు వెళ్లకపోవడమే ఉత్తమం
- జాగ్రత్తలు తప్పనిసరి అంటున్న వైద్య నిపుణులు

ఎండాకాలం మొదలవడంతో సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఉదయం 10 గంటల నుంచి ఎండలు దంచికొడుతుండడంతో ప్రజలు బయటకు వెళ్లేందుకు జంకుతున్నారు.. మధ్యాహ్నమే 39 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా.. సాయంత్రం వరకు తగ్గడం లేదు.. మార్చి మొదటి వారం నుంచే రికార్డు స్థాయిల్లో ఉష్ణోగ్రత నమోదవుతోంది. మార్చిలోనే పరిస్థితి ఇలా ఉంటే పోను పోను ఎండలు ఇంకెంతగా ఉంటాయోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఉష్ణోగ్రతలు భారీగా పెరిగిపోతున్నాయి. మార్చిలోనే 38-40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింతగా పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. సుమారుగా 42 డిగ్రీలకు పైగా నమోదయ్యే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ఎండ తీవ్రతతో పాటు వడగాలుల ప్రభావం కూడా అధికంగా ఉండే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావొద్దని సూచిస్తున్నారు.


14లో


(ప్రజాజ్యోతి):






## ఏఐసీసీ మరియు టీపీసీసీ పిలుపుమేరకు జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా 26, 30, 31, 32, 33వ వార్డులలో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సిరెడ్డి భూపతి రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. మహాత్మ గాంధీ వారసత్వాన్ని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అవమానపరచడం అంటే యావత్ మన దేశ ప్రజలను అవమానపరిచినట్లే అన్నారు.. బిజెపి పార్టీ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, ప్రజాసామ్య విలువలను కాలరాస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలను రెచ్చగొడుతుందాన్నారు. బిజెపి అసమర్థ పాలనపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఉద్దేశంతో బస్తి నుండి బజారు వరకు జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.. డివిజన్ స్థాయి,మండల స్థాయి, బూత్ స్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలు జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు.. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాసరెడ్డి, మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, కోలన్ శ్రీనివాస్ రెడ్డి,జగదీష్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, సురేంద్ర కుమార్ యాదవ్, అంజాద్, లక్ష్మణ్, శ్రీనివాసరావు, యువ కిరణ్ రెడ్డి, నాగిరెడ్డి, సాయికుమార్, వర్మ,మురళి గార్లతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు..

## 200 మందికి పైగా ఉచిత క్యాంప్ ని ఉపయోగించుకున్నారు

**శ్రీ ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ మరియు లలిత హాస్పిటల్ వారు ఏర్పాటు చేసినటువంటి ఉచిత మెడికల్ క్యాంపుకు విశేషమైన స్పందన వచ్చినదని తెలియజేసిన ట్రస్ట్ చైర్మన్ సాంటిరెడ్డి పున్నారెడ్డి**

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 డివిజన్ గాజుల రామారంలో గల లెనిన్ నగర్ లో మహేష్ గౌడ్ ఏర్పాటు చేసినటువంటి ఉచిత మెడికల్ క్యాంపు కి చాలా ఆదరణ లభించింది అని తెలియజేసిన పున్నారెడ్డి. లిపేషెంట్లు మాట్లాడుతూ ఉచితంగా చెకింగ్ తో పాటు ఉచిత మందులు ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామిరెడ్డి, శ్యామ్, లాల్ మహమ్మద్, దండే రాజు, మరలింగ,పవన్, శ్రీనివాస్ గౌడ్,ఆస్టాక్ ఇంటీరియర్ ఎండి వెంకట సాయి, మనోజ్,రోహిత్, సాయి, స్వరూప్ ,వంశీ ,శ్రీకాంత్ పాల్గొన్నారు.



# వైభవంగా జరిగిన ప్రీమియర్ ఎనర్జీస్ సమర్పణ

**బంజారాహిల్స్,ఏప్రిల్13(ప్రజాజ్యోతి) :** ఒక కార్యక్రమం కోసం ఫ్యాషన్ అంటూ గత కొన్నేళ్లుగా నిధుల సేకరణ కార్యక్రమం కోసం వివిధ రంగాలలో నిష్ణాతులైన వ్యక్తులను ఒకేదరికి తీసుకువచ్చి లక్ష్మీ మంచు నిర్వహిస్తోన్న టీచ్ ఫర్ చేంజ్ వార్షిక నిధుల సేకరణ - 2025 కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వాకులు మాట్లాడుతూ మెరుగైన విద్యను ప్రతి ఒక్కరికి చేరువ చేయాలనే మహోన్నత లక్ష్యం తో కృషి చేస్తోన్న టీచ్ ఫర్ చేంజ్ , పేద పిల్లలకు అభ్యాస అవకాశాలను మార్చడంలో ముందంజలో ఉందన్నారు. ఈ సంవత్సరం మరింత పెద్ద ప్రభావాన్ని చూపడానికి ఇది సిద్ధమైనదని అన్నారు. తమ వార్షిక నిధుల సేకరణ కార్యక్రమం ఉత్సాహంగా జరిగిందన్నారు. బాలీవుడ్ నటి రియా చక్రవర్తి షోస్టాపర్గా రన్వే కు కొత్త సొబగులద్దారు. ఈ సంవత్సరం ఫ్యాషన్ షోకేస్లో ప్రఖ్యాత డిజైనర్ స్వాతి వెల్లండి రూపొందించిన అద్భుతమైన కలెక్షన్ ను ప్రదర్శించారు. ఆభరణం నుండి అద్భుతమైన ఆభరణాలు కూడా ఈ షో లో భాగంగా ప్రదర్శించారు. టీచ్ ఫర్ చేంజ్ వార్షిక నిధుల సేకరణ కార్యక్రమంలో భాగంగా, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను పెంపొంది ంచాలనే లక్ష్యంతో సినిమా, క్రీడలు మరియు ఫ్యాషన్ రంగాలలోని ప్రముఖ వ్యక్తులు రన్వే పై నడిచారు. ఈ కార్యక్రమం గురించి లక్ష్మీ మంచు మాట్లాడుతూ, "టీచ్ ఫర్ చేంజ్ వార్షిక నిధుల సేకరణ కార్యక్రమం ఫ్యాషన్ కార్యక్రమం కంటే ఎక్కువ - ఇది విద్య ద్వారా జీవితాలను మార్చడానికి కృషి చేసే ఉద్యమం. రియా చక్రవర్తి, స్వాతి వెల్లండి, ఆభరణం తో పాటుగా పరిశ్రమ భాగస్వాములందరి నుండి లభించిన అద్భుతమైన మద్దతు పట్ల మేము చాలా సంతోషంగా వున్నాము. వారి దాతృత్వం, ఓ మహోన్నత కారణం కోసం చూపుతున్న నిబద్ధత అత్యంత అవసరమైన పిల్లలకు మెరుగైన విద్యా అవకాశాలను అందించాలనే మా లక్ష్యానికి తోడ్పడతాయన్నారు.

# ముదిరాజ్ కార్పొరేషన్ కు వచ్చే ప్రతి పైసా ముదిరాజ్ పేద బిడ్డలకే

**కోకాపేటలో ముదిరాజ్ భవన్ను నిర్మిస్తా**

**ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్**



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం నుండి ముదిరాజ్ కార్పొరేషన్ కు వచ్చే ప్రతి పైసా ముదిరాజ్ పేద బిడ్డలకే అందిస్తానని ముదిరాజ్ కార్పొరేటర్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ జర్నలిస్టు సంఘం ఆధ్వర్యంలో సికింద్రాబాద్ టివోలీ గార్డెన్ లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ప్రకటించిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్ కులస్తుల కోసం ముదిరాజ్ కార్పొరేషన్ ను ఏర్పాటు చేసిందని...మన ముదిరాజ్ లను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఒక ప్లాట్ ఫామ్ ను ఏర్పాటు చేసిందన్నారు. ఈ ప్లాట్ ఫామ్ను ప్రతి ముదిరాజ్ బిడ్డ వినియోగించుకొని ఆర్థికంగా, సామాజికంగా ఎదిగాలన్నారు. కోకాపేటలో 5 ఎకరాల స్థలం ఉందని ఆ స్థలంలో ముదిరాజ్ భవన్ ను కట్టిస్తానని ఆయన వెల్లడించారు.పార్టీలకతీతంగా ముదిరాజ్ నాయకులంతా ఏకమై ముదిరాజు కులస్తులను ఆర్థికంగా ఎదిగే విధంగా సహాయ సహకారాలు అందించాలన్నారు.ఈ విషయంలో ముదిరాజ్ జర్నలిస్టులు సహకరించి రాష్ట్రంలో ఉన్న పేద ముదిరాజ్ బిడ్డలకు న్యాయం జరిగే విధంగా చూడాలని కోరారు.గత పాలకులు ముదిరాజ్ కులస్తులను విభజించి పాలించారని... అందుకే మనమంతా వెనుక పడ్డామన్నారు.అనంతరం జర్నలిస్టు సంఘం నాయకులు చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ను ఘనంగా సన్మానించి సత్కరించారు.ఈ సమావేశంలో తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు బలరాం,రాష్ట్ర ముదిరాజ్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు చింతల నీలకంఠం,ప్రధాన కార్యదర్శి బోయిన శ్రీనివాస్,ఉపాధ్యక్షులు గడ్డమీద శ్రీశైలం, గోనెల కుమార్,ఇండస్ట్రీ అధ్యక్షుడు ప్రభాకర్,అడ్వకేట్ ముదిరాజ్ సంఘం వినోద్ కుమార్,మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సుగ్రీవుడు,రాష్ట్రం ముదిరాజ్ జర్నలిస్టు సంఘంనాయకులు సతీష్, శివ, మల్లికార్జున్ ,భూమయ్య, శివన్న, హరికుమార్, చింతల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభించిన రవికుమార్ యాదవ్

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి):** చలివేంద్రం అంటే కేవలం చల్లటి నీటిని అందించే ప్రదేశం మాత్రమే కాదు,అది మానవత్వానికి, దాతృత్వానికి ప్రతీకుఎండలో అల్లాడుతున్న వారికి చల్లటి నీటిని అందించి, వారి దాహార్తిని తీర్చడం ఒక గొప్ప సేవ శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్. మియాపూర్ డివిజన్ లో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు,ఆర్ కే వై టీ అధ్యక్షులు గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బాటసారుల దహార్తి తీర్చడానికి ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని డివిజన్ ముఖ్య నాయకులతో కలిసి ప్రారంభించడం జరిగింది.సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు ఆలోచిస్తూ చలివేంద్రాల ఏర్పాటు చెయ్యాలని సమాజంలో నివసిస్తున్న ప్రతి ఒక్కరి గురించి ఆలోచించే స్ఫూర్తి ప్రతి మనిషిలో కలగాలని రవికుమార్ యాదవ్ సూచిస్తూ,చలివేంద్రం ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. అయితే, కొన్నిచోట్ల చలివేంద్రాల నిర్వహణ సరిగా ఉండటం లేదు,పరిశు భ్రత పాటించకపోవడం, తగినంత నీరు అందుబాటులో లేకపోవడం వంటి సమస్యలు కనిపిస్తున్నాయి.కాబట్టి చలివేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు వాటిని క్రమం తప్పకుండా పర్యవేక్షించడం, శుభ్రంగా ఉంచడం కూడా చాలా ముఖ్యమని నిర్వాహకులకు తెలియపరుస్తూ అంతేకాకుండా ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా చలివేంద్రాల ఏర్పాటుకు



సహకరించి స్వచ్ఛందంగా సేవ చేయడానికి ముందుకు రావాలని ,ఎండలో అల్లాడుతున్న బాటసారులకు చల్లటి నీటిని అందించి, వారి ముఖాల్లో చిరునవ్వును చూద్దాం. ఇదే నిజమైన "మానవ సేవ" సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు నాగుల్ గౌడ్, లక్ష్మణ్ ముదిరాజ్, మనోహర్ గౌడ్, మాణిక్ రావు,రాజేష్ గౌడ్, శ్రీనివాస్,జితేందర్,శివరాజ్ ,ప్రసాద్,రాము, శ్రీనివాస యాదవ్, ముఖేష్ గౌడ్,సురేష్ ముదిరాజ్ ,విజయేందర్, ప్రభాకర్, చంద్రకాంత్, ప్రవీణ్,పాపయ్య, చందు, గోపి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# బివిఆర్ఐటిలో ఎథిన్స్ 2కే25

◀ కళాశాల వార్షికోత్సవం రెండవ రోజు




**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** నర్సాపూర్ సమీపంలోని బివిఆర్ఐటి కళాశాలలో శనివారం విద్యార్థులతో ఎథిన్స్ 2కే25 సంస్కృతి కార్యక్రమం నిర్వహించారు.కళాశాల 28వ వార్షికోత్సవం రెండవ రోజు సినీ నాయకులు కృష్ణ ప్రసాద్,గాయత్రి తన పాటలతో ఉర్రూతలూగించారు.విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పుస్తకాలు,కోడింగ్,ప్రాజెక్టులతో బిజీగా ఉన్నప్పటికీ సంస్కృతిక కార్యక్రమాలలో ఆటపాటలతో మునిగిపోయారు.ప్రిన్సిపల్ డా.సంజయ్ దూబే,కళాశాల డైరెక్టర్ డా.లక్ష్మీ ప్రసాద్,ఫిలిం జర్నలిస్ట్ రామ్ వెంకట శ్రీకర్,డైరెక్టర్ వివేక్ ఆత్రేయ పాల్గొన్నారు.

# సందేశాత్మక సినిమాలు తీయండి

◀ మహామండలేశ్వర్ సిద్ధేశ్వరానందగిరి

◀ శివ శంభో.. చిత్రం పాటల విడుదల




**జహీరాబాద్, ఏప్రిల్ 13( ప్రజా జ్యోతి న్యూస్)**ఝరాసంగం మండల్ బర్దిపూర్ ఆశ్రమంలో భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు, భక్తితో కూడిన సందేశాత్మక చిత్రాలు నిర్మించాలని మహామండలేశ్వర పీఠాధిపతి, దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్ మరియు డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ అన్నారు. ఆదివారం ఆశ్రమ ఆవరణలో అనంత ఆర్ట్స్ పతాకంపై సుమన్, తనికెళ్ల భరణి, టార్జాన్, విజయ్ రంగరాజన్, చిల్లర వేణు, రామ స్వామి, రజాక్, మల్లేశ్, రవిరెడ్డి, రమేష్ యాదవ్, శ్రీకర్, విగ్నేష్ ప్రధాన పాత్రలు నటిస్తున్న శివ శంభో చిత్రానికి సంబంధించిన పాటలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కాలంలో వస్తున్న సినిమాలకు ఎక్కువగా సమాజం మీద చెడు ప్రభావం చూపిస్తున్నాయి. ఇటువంటి తరుణంలో భక్తి ప్రధానమై, సందేశాత్మక చిత్రం వస్తుండటం ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ అనసూయ మాత, నందినిగిరి మాత, చిత్ర రచయిత దొరవేటి, డైరెక్టర్ నర్సింగ్ రావు, సినిమా టెక్నికల్ హెడ్ భాస్కర్ చారి తదితరులు పాల్గొన్నారు.

## సమీకృత బాలికల హాస్టల్ లో అల్పాహారం తిన్న

# 30 మంది విద్యార్థులకు అస్వస్థత

**కొడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 13** కౌడిపల్లి మండల కేంద్రంలోని సమీకృత బాలికల హాస్టల్ లో ఆదివారం రోజున అల్పాహారం తిన్న తర్వాత 30 మంది విద్యార్థులు అస్వస్థత గురయ్యారు వివరాల్లోకెళ్తే ఆదివారం రోజున ఉదయం విద్యార్థులకు ఇవ్వాల్సిన రాగి జావ ఇవ్వలేదు ఉదయం 8:30 నిమిషాల ప్రాంతంలో ఇడ్లీలు అల్పాహారంగా ఇవ్వడంతో ఇడ్లీలు తిన్న విద్యార్థులు దాదాపు 30 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు విద్యార్థులకు కడుపునొప్పి వాంతు లతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి విద్యార్థులు వెళ్లగా హాస్పిటల్లో ఉన్న డాక్టరు సిబ్బంది చికిత్స చేశారు ఈ సందర్భంగా





విద్యార్థులు మాట్లాడుతూ ఇడ్లీ పాయిజన్ కావడం వల్లనే మాకు వాంతులు కడుపునొప్పి రావడం జరిగిందన్నారు హాస్టల్లో విపరీతమైన నటువంటి సమస్యలను ఎదుర్కొం టున్నామని బోరున ఏడ్చారు హాస్టల్లో ఫ్యాన్లు లేవని పలుమార్లు వార్డెన్ నరసమ్మ కు వివరించినప్పటికీ స్పందించ లేదన్నారు అన్నంలో కూడా పెంట్రుకలు వస్తాయని ఆహారం తినలేని పరిస్థితి ఏర్పడుతుందని విద్యార్థులు వారి గోడును తెలియజేశారు. వార్డెన్ నర్సమ్మను వివరణ కోరగా వాంతులు కడుపునొప్పి రావడం వాస్తవమేనని కొంతమంది విద్యార్థులకే వచ్చిందని ఇడ్లీలో పులుపు ఎక్కువ కావడం వల్ల విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని తెలిపారు విద్యార్థులను వెంటనే హాస్పిటల్ పంపించి చికిత్స చేయించడం జరిగిందన్నారు పిల్లల తల్లి తండ్రులు హాస్టల్ కు వచ్చి ఎప్పుడు హాస్టల్లో సమస్యలు ఉంటాయని తల్లిదండ్రులు తెలియజేశారు ఉన్నతాధికారులు స్పందించి పిల్లలకు ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులు కోరారు

# ఈనెల 30వ తేదీన బసవేశ్వర జయంతి వేడుకలు జయప్రదం చేయండి

**మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కర్**



**నారాయణఖేడ్:** పట్టణంలో ఈనెల 30వ తేదీన బసవేశ్వర జయంతి కార్యక్రమాలను విజయవంతం చేద్దామని వీర శైవ లింగాయత్ సమాజ్ సభ్యులు,మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కర్ పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం నారాయణఖేడ్ పట్టణంలో బసవేశ్వర జయంతి నిర్వహణ పై సమావేశం నిర్వహించి చర్చించారు. బసవేశ్వర జయంతిలో నిర్వహించే ఊయల కార్యక్రమం, ప్రత్యేక పూజలు, శోభయాత్ర, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా బసవేశ్వర చౌరస్తాలో నూతనంగా నిర్మించే విగ్రహ పునర్నిర్మాణ పనులు ప్రారంభోత్సవం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలకు జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కర్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి, జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్, మాజీ ఎమ్మెల్యేలు, సమాజ్ నాయకులు హాజరవుతారని తెలిపారు. ఈకార్యక్రమంలో వీర్శెట్టి, జగదీష్, చన్ను పటేల్, శివకాంత్ పాటిల్, తదితరులు పాల్గొన్నారు.

## అంబులెన్స్‌లో మహిళ ప్రసవం

# తల్లి బిడ్డా క్షేమం

**సిర్గాపూర్ ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి):**సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని ఉజ్జంపాడ్ తండాకు చెందిన జాదవ్ మహదేవికి ఆదివారం పురిటి నొప్పులు రావడంతో 108 అంబులెన్స్ లో ఆస్పత్రికి తరలిస్తుండగా చాప్టా శివారులో ప్రసవించి ఆడబిడ్డకు జన్మనిచ్చిందని ఈఎంటీ సంగ్ శెట్టి తెలిపారు. నారాయణ్ ఖేడ్ ప్రాంతీయ ఆసుపత్రిలో చికిత్స కోసం అడ్మిట్ చేయగా తల్లి బిడ్డా క్షేమంగా ఉన్నారని తెలిపారు.



# బిఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశమైన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



**సిర్గాపూర్ ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్లో ఆదివారం మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్త లతో సమావేశమై ఈనెల 27న వరంగల్ లో జరగబోయే బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభ గురించి వారికి దిశా నిర్దేశం చేసి, బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొని విజయవంతం చెయ్యాలని మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రావు పాటిల్, మాజీ వైస్ ఎంపీపీ మాధవ్ రావ్, యాదవ్ రావ్ పాటిల్, రవీందర్ పాటిల్, బసి రెడ్డి, నార్య నాయక్, నర్సాగౌడ్, రాజా గౌడ్, సాయగౌడ్, కద్వల్ భూమ్ రెడ్డి, హన్మంత్ రెడ్డి, రమేష్, రాజా మల్లు, అబ్దుల్ రహీమ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజరాజేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు...

**ఉత్సవాల్లోపాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి...**



**నారాయణఖేడ్:** నారాయణఖేడ్ పట్టణంలోని ఆదివారం రాజరాజేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. పట్టణానికి చెందిన చంద్రశేఖర్ ఇంటి స్థలంలో ఇటీవల భారీ శివలింగం బయల్పడింది. దీంతో చంద్రశేఖర్ కుటుంబ సభ్యులు స్వయంభువుగా శ్రీరాజరాజేశ్వరుడే శివలింగం రూపంలో ప్రత్యక్షమయ్యాడని, కాలనీ వాసుల సహకారంతో తమ స్వంత స్థలంలో ఆలయ నిర్మాణం చేపట్టి, ఆదివారం పురోహితులు వెంకటేష్ జ్యోషి ఆధ్వర్యంలో ప్రతిష్టాపన ఉత్సవాలను నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో స్థానిక ఎమ్మెల్యే సంజీవరెడ్డి, టీపీసీసీ సభ్యులు కర్నె శ్రీనివాస్, డీసీసీబీ డైరెక్టర్ వెంకట్రాములు, కాంగ్రెస్ నాయకులు వినోద్పాటిల్, న్యాయవాది సంగన్నతో పాటు కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భక్తులకు మహాప్రసాదాన్ని అందించారు.

## వైభవంగా సిద్ధేశ్వర స్వామి ఉత్సవాలు

**భక్తిశ్రద్ధలతో అగ్ని గుండ, ప్రవేశం పల్లకి సేవ**

**ముగిసిన ఉత్సవాలు**



**జహీరాబాద్, ఏప్రిల్ 13( ప్రజా జ్యోతి న్యూస్)**

ఝురాసంగం మండలం పరిధిలోని పొట్టిపల్లి సిద్ధేశ్వర స్వామి జాతరోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పల్లకి సేవ,స్వామివారి అభిషేకం, నిత్య పూజలు నిర్వహించి అగ్నిదేవతకు ఆహ్వానం పలికారు. అగ్నిదేవతకు పూజలు నిర్వహించిన అనంతరం పీఠాధిపతులు, భక్తుల మధ్య అగ్నిగుండ ప్రవేశం నిర్వహించారు. అనంతరం ఆధ్యాత్మిక ధర్మసభ, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహా మండలేశ్వర్, బర్దిపూర్ ఆశ్రమ పీఠాధిపతులు అవధూత గిరి మహారాజ్, సిద్దేశ్వరానందగిరి, ధనశ్రీ, తంగేడుపల్లి, న్యామతాబాద్ పీఠాధి పతులు వీరేశ్వర శివాచార్య, శివయోగి, విశ్వగిరి మహారాజ్ హాజరై భక్తులకు ప్రవచనా మృతాన్ని అందించారు. జహీరాబాద్, నారాయణఖేడ్, బీదర్, ఝురాసంగం, న్యాక కాల్ తదితర ప్రాంతాల నుండి భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సిద్దేశ్వర స్వామి దేవాలయ ట్రస్ట్ సభ్యులు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశారు. పురంతులు వేసిన దండకాలు పలువుని ఆకట్టుకున్నాయి.

## పట్టపగలే అనుమతులు లేకుండా కొండాపూర్ పరిశ్రమలకు

# గుండ్లు రాలురప్పలతో రవాణా చేస్తున్నారు

**- టిప్పర్ లారీలో గుండు రాళ్లు రప్పలే ఉన్నాయా లేక వాటి కింద మట్టి ఉందా అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి**

**మనోహరాబాద్, ఏప్రిల్ 13 ( ప్రజా జ్యోతి)**

పట్టపగలే ప్రభుత్వ అనుమతులు లేకుండా కొండాపూర్, టి జి ఐ ఐ సి పరిశ్రమలకు గుండ్లు రాళ్లు రప్పలతో కూడిన వాటిని పారిశ్రామిక వాడలోని102 ప్లాట్ పరిశ్రమకు తరలిస్తున్నారు. టిప్పర్ లారీలో వాటి కింద మట్టి ఏమైనా ఉందా అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఐదు రోజులుగా ఈ టిప్పర్ లారీలు నడుస్తున్న సంబంధిత అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. పట్టపగలే జాతి యరహదారికుండా ఈ టిప్పర్ లారీలు కొండాపూర్ పారిశ్రామిక వాడలోని ఓ పరిశ్రమకు గుండ్లు రాలు రప్పలతో కూడిన వాటి కింద మట్టి కూడా ఉందా ఇంకేమైనా ఉన్నాయా



అన్న అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు పలువురు గ్రామాల ప్రజలు సంబంధిత అధికారులు పట్టపగలే అనుమతి లేకుండా గుండ్లు రాలు రప్పలు రవాణా చేస్తుంటే నిద్ర మత్తులో జోగుతున్నారని విమర్శిస్తున్నారు. ఆదివారం, టిప్పర్ లారీ ప్రజా జ్యోతి కెమెరాకు చిక్కింది. ఇలా చేసే అధికారులు ప్రభుత్వం ఆదాయానికి గండి కొడుతున్నారు గ్రామ ప్రజలు విమర్శిస్తున్నారు. పట్టపగలే ప్రభుత్వ అనుమతులు లేకుండా రవాణా చేస్తున్న టిప్పర్ లారీలను చూసి చూడనట్లు వదిలేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

## నేటి నుండి బేతాళ స్వామి జాతర ఉత్సవాలు

**మెదక్ జిల్లాలో రెండు అతిపెద్ద జాతర**

**వేలాదిమంది జాతరకు తరలి వచ్చే**

**అవకాశం**

**అల్లాదుర్గం ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి)**అల్లాదుర్గం.. ఎంతో ప్రసిద్ధి చెందిన బేతాళ స్వామి జాతర ఉత్సవాలు నేటి నుండి వారం రోజులపాటు జరగనున్నాయి. ఏడుపాయల జాతర తర్వాత రెండవ అతిపెద్ద జాతర అల్లాదుర్గం బేతాళ స్వామి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రతి ఏటా నిర్వహిస్తారు. జాతరకు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలే కాకుండా, కర్ణాటక, మహారాష్ట్ర నుండి కాకుండా తెలంగాణలోని పలు జిల్లాల నుండి భక్తులు వేలాదిగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. కోరిన కోరికలు తీర్చే బేతాళ స్వామి ని దర్శించుకొని వారి మొక్కులను భక్తులు తీర్చుకుంటారు. రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా



బేతాళ స్వామి దేవాలయాన్ని వందల ఏండ్ల క్రితం నిర్మించినట్లు చరిత్ర చెబుతుంది. మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజలు ఎడ్లబండ్లను సుందరంగా అలంకరించి ఆలయం చుట్టూ తిప్పుతారు. బేతాళ స్వామి పై నమ్మకం, భక్తితో అల్లాదుర్గంతోపాటు, పక్కల గ్రామాల ప్రజలు పిల్లలకు బేతయ్య , బేతమ్మ, పేర్లు ఎక్కువగా పెట్టుకుంటారు. ఎంతో వైభవంగా జరిగే జాతర ఉత్సవాల లో భాగంగా 14న, పోలేరమ్మ బోనాలు, 15, పోచమ్మ దేవత బోనాలు, 16 దుర్గమ్మ దేవతకు బోనాలు, 17 శ్రీ బేతాళ స్వామి కి బోనాలు, 18న బేతాళ స్వామికి ఎడ్ల బండ్ల ప్రదక్షణ ప్రధాన ఘట్టం, 19 భాగవతాలు,20 భజనలు, 21 వినోద కార్యక్రమాలు ,22 పాచి బండ్ల ప్రదక్షణతో జాతర వేడుకలు ముగుస్తాయని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. జాతరకు తరలివచ్చే వేలాదిమంది భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నట్లు, కమిటీ నిర్వాహకుల ఈ. అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. జాతర ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు సీఐ రేణుక, ఎస్సై ప్రవీణ్ రెడ్డి లు తెలిపారు.

## మైలారం, అల్లిపూర్ ,కిష్టాపూర్ గ్రామాలలో ముగింపు యాత్ర

**చిన్నకోదూర్ ,ఏప్రిల్13 (ప్రజా జ్యోతి):**

గడచిన పార్లమెంటు సమావేశాల్లో బిజెపి కేంద్రమంత్రి అమిత్ షా ప్రపంచ దేశాల్లోనే గొప్పదైనటువంటి మన భారత రాజ్యాంగాన్ని అవమానించి రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేయడాన్నీ. పాదయాత్ర కు వచ్చిన కోర్డినేటర్లు సీనియర్ నాయకులు షాకి ఆనంద్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ షాబుద్దీన్ ఖండించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ మాట్లాడుతూ గల్లి నుండి ఢిల్లీ వరకు రాజ్యాంగ పరిరక్షణ ధ్యేయంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త జై భీమ్ జై బాపు జై సంవిధాన్ అనే నినాదంతో ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ,బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ ,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ. ఆదేశాల మేరకు . మండల పరిధిలో గత రోజుల నుండి ప్రారంభమైన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర మైలారం కమ్మర్లపల్లి. ఎల్లయ్యపల్లి .రంగాయిపల్లి .కిష్టాపూర్ .అల్లీపూర్ .గ్రామాలుకలియతిరిగి .రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న కుట్రను ప్రతి



పౌరుడికి వివరిస్తూ దాన్ని ఎలా తిప్పి కొట్టాలో తెలియజేస్తూ. సాగిపోవడం జ రి గి ం ద న్నా ర ు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చందు, శ్రీకాంత్, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతిరెడ్డి, తిరుపతిరెడ్డి,అనిల్,ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ రాజేష్, ఫిషర్మెన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్, వికలాంగుల జిల్లా అధ్యక్షులు సింగరాల రాజు, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు జయంత్, జగన్,నాయకులు శేషు, వేణు, రాకేష్, నాగరాజు, రాజు, భాస్కర్, రాజు, గణేష్, ఎల్లారెడ్డి, హరిబాబు, సలీం తదితరులు పాల్గొన్నారు.

### పేదప్రజల ఆకలి తీర్చేందుకు

# సన్న బియ్యం పంపిణీ

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి
- గొప్పోడు తినే సన్న బియ్యం,పేదోడు కూడా తినాలన్నదే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యం
- దేశ చరిత్రలోనే తెలంగాణ రాష్ట్ర నిర్ణయం గర్వకారణం
- సన్నబియ్యం లబ్ధిదారుల ఇంట్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి భోజనం





**జహీరాబాద్, ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి న్యూస్)**

జహీరాబాద్ పట్టణంలోని (గడి విధి) తెల్ల రేషన్ కార్డు సన్న బియ్యం లబ్ధిదారురాలు మంగలి.అనంతరామ్, వడ్ల జగన్ ఇంట్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా??సిద్దం. ఉజ్వల్ రెడ్డి భోజనం చేశారు. ఈ సందర్భంగా డా??ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ.. సన్న బియ్యం పథకం ద్వారా పేదల కళ్ళల్లో ఆనందం కోసం సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. గతంలో దొడ్డ బియ్యంతో దళారులు, రైస్ మిల్లర్లు లాభం పొందారని గుర్తు చేశారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న పేద ప్రజల ఆకలి గోస తీర్చేందుకు సన్నబియ్యం పంపిణీ అనేది గొప్ప వరమని గొప్పోడు తినే సన్న బియ్యం పేదోడు కూడా తినాలన్నదే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యమని అన్నారు. దేశ చరిత్రలోనే కాంగ్రెస్ సర్కార్ తీసుకున్న నిర్ణయం పలు రాష్ట్రాలకు దిక్సూచిగా నిలుస్తుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి పేదింటి పెద్దకొడుకుగా నిలిచి పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి. నర్సింహారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, అరుణ్, అశ్విన్ పాటిల్, నర్సింహ యాదవ్ మరియు గడివిధి యువ నాయకులు పాండు, పవన్, విక్రమ్, ప్రదీప్, జగదీష్, వెంకటరెడ్డి, మాణిక్, చందు, భాను, రవి, సందీప్, గంటన్న, రామన్న తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల కళ్ళలో ఆనందం కనిపిస్తుంది

- సన్న బియ్యం పంపిణీ
- నిరుపేదలకు వరం లాంటిది
- నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**నారాయణఖేడ్:** కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ షాప్ ద్వారా పేదలకు సన్న బియ్యం పంపిణీ తో నిరుపేద కుటుంబాలల కళ్ళల్లో ఆనందం కనిపిస్తుందని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. ఆదివారం మనూర్ మండలంలోని దుదగొండ గ్రామంలో నిరుపేదలకు సన్న బియ్యంతో అన్నం తినాలన్న లక్ష్యంతో ప్రతిష్ఠాత్మకంగా సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన శాసనసభ్యులు . అనంతరం దళిత వర్గానికి చెందిన లబ్ధిదారుడి ఇంట్లో ఆ కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు . వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల జీవితాలు వెలుగు నింపేందుకు తీసుకొని వస్తున్నాము అని అన్నారు .అందుకో భాగం ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు సన్న బియ్యం అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వచ్చిందని తెలిపారు.లబ్ధిదారుల కుటుంబ యోగ క్షేమాలను అడిగి తెలుసుకుని సన్నబియ్యం ఎలా ఉన్నాయంటూ.. రుచిగా ఉన్నాయా లేదా అని కుటుంబ సభ్యులతో అడిగి తెలుసుకున్నారు.దొడ్డు బియ్యం పంపిణీ చేసినప్పుడు అసలు వాటిని తీసుకునేందుకు ఆసక్తి చూపే వారు కాదని, ఇప్పుడు సన్న బియ్యం ఇవ్వడంతో వాళ్ల కళ్ళల్లో చాలా ఆనందం కనిపిస్తుందని అతని హర్షం వ్యక్తం చేశారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ పథకం సజావుగా అమలు చేసే విధంగా రేషన్ డీలర్లు చొరవ తీసుకొని పేదలకు సక్రమంగా అందించాలని కోరారు. లేని సందర్భంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులుదిగంబర్ రెడ్డి, బ్రహ్మానందరెడ్డి మాజీ సర్పంచ్ రాజు, గ్రామ యువ నాయకులు చంద్రకాంత్ పాటిల్, సంగన్న న్యాయవాది, వినోద్ పాటిల్,మరియు దూదగొండ గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### సాయిపేట వీరశైవ లింగాయత్ లింగ బలిజ

# నుతన కార్య వర్గ ఏకగ్రీవ ఎన్నిక

**అందోలు, (ప్రజాజ్యోతి):** నియోజకవర్గ పరిధిలోని వట్పల్లి మండలం సాయి పేట గ్రామంలో వీరశైవ లింగాయత్ లింగ బలిజ నూతన కార్యవర్గం ఎన్నిక ఆదివారం ఏకగ్రీవంగా జరిగింది. సాయిపేట గ్రామ వీరశైవ లింగాయత్ సభ్యులు ఆదివారం ప్రత్యేకంగా సమావేశమై సభ్యులందరూ చర్చించుకుని నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సాయిపేట వీరశైవ లింగాయత్ లింగ బలిజ అధ్యక్షులుగా ఎక్కిల్లి పెద్ద వీరన్న, గౌరవ అధ్యక్షులుగా చిడకన్నె జగదీశ్వర్, ఎక్కెల్లి మోహన్, ఉపాధ్యక్షులుగా ఎంటూరి విజయ్ కుమార్, ఎక్కిలి చిన్న జగదీశ్వర్, ఎక్కిలి సుభాష్, దదువాయి రాజు, ప్రధాన కార్యదర్శులుగా గిరికల రాజశేఖర్, ఎంటూరి కమలాకర్, మరి కొంతమంది కోశాధికారులుగా, సలహాదారులుగా, గౌరవ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం అధ్యక్షులుగా ఎన్నుకోబడిన ఎక్కెళ్ళి పెద్ద వీరన్న పటేల్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధి లో ప్రతి సభ్యుడు తన వంతు పాత్ర పోషించాలని, అందరి సహకారంతోనే తాను లింగాయత్ సమాజాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.



**విశ్వ గురు మహాత్మా బసవేశ్వరుల వారి అడుగుజాడల్లో నడుద్దాం..**

**కర్నల్ల అశోక్ పటేల్**

నూతన కార్యవర్గం ఏర్పాటు సందర్భంగా సంఘ భవిష్యత్ కార్యాచరణ ఉద్దేశించి కర్నల అశోక్ మాట్లాడుతూ విశ్వగురు మహాత్మా బసవేశ్వరుల వారు సూచించిన అహింసా మార్గంలో నడుచుకుంటూ సమ సమాజ స్థాపన కోసం మనమంతా పాటుపడాలన్నారు. సమాజంలోని మూఢనమ్మకాలు అసమానతలను పారదోలడానికి మహాత్మా బసవేశ్వరుల వారి అనుయాయులుగా మనమంతా వారనుసరించిన మార్గంలో ముందుకు నడవాలని పిలుపునిచ్చారు.




# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**జర్నలిస్టు సంఘాల సమ్మేళనంలో దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బండారు రాజు**

**రాయపోల్ ఏప్రిల్ 13 ప్రజాజ్యోతి** జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని, ముఖ్యమంగా దళిత జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బండారు రాజు అన్నారు. హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో జేఏసీ కన్వీనర్ మోహన్ బైరాగి, రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన జర్నలిస్టు సంఘాల సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. దళిత జర్నలిస్టుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కాషపోగు జాన్ సూచనల మేరకు కార్యక్రమంలో పాల్గొని పలు అంశాలపై మాట్లాడారు. తొలిదశ తెలంగాణ, మలిదశ తెలంగాణ ఉద్యమంతో పాటు నక్సలైట్ ఉద్యమంలో కూడా అసువులుబాసింది దళితులేనని పేర్కొన్నారు. దళిత జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో దళిత జర్నలిస్టుల ఫోరం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు పుట్ట రాజు, ఉపాధ్యక్షుడు గణేశ్, ఊషనగల్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రలో భాగంగా మేక పిల్లను అందజేసిన వికలాంగుల జిల్లా చైర్మన్ సింగరాల రాజు



**చిన్నకోడూర్, ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి):** మండల పరిధి మైలారం కమ్మర్లపల్లి ఎల్లాయిపల్లి రంగాయిపల్లి ,కిష్టాపూర్,అల్లిపూర్ పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీసం మహేందర్ కు మేక పిల్లను అందజేశారు .భాగంగా గ్రామంలో పాదయాత్రలో గడచిన పార్లమెంటు సమావేశాల్లో బిజెపి కేంద్రమంత్రి అమిత్ షా ప్రపంచ దేశాల్లోనే గొప్పదైనటువంటి మన భారత రాజ్యాంగాన్ని అవమానించి రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేయడాన్నీ ఖండించారు.ఈ సందర్భంగా వికలాంగుల జిల్లా చైర్మన్ సింగరాల రాజు, దుగ్గెని చేర్లంకిరెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటయ్య మాట్లాడుతూ గల్లి నుండి ఢిల్లీ వరకు రాజ్యాంగ పరిరక్షణ ధ్యేయంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త జై భీమ్ జై బాపు జై సంవిధాన్ అనే నినాదంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు,ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ,బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ , ఆదేశాల మేరకు మండలంలో గత రోజుల నుండి రాజ్యాంగ పరిరక్షణ రాజ్యాంగం పై బీజేపీ చేస్తున్న కుట్రను ప్రతి పౌరుడికి వివరిస్తూ దాన్ని ఎలా తిప్పి కొట్టాలో తెలియజేస్తూ సాగిపోవడం జరుగుతుందన్నారు .ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ షాకి ఆనంద్, జిల్లా ప్రధాన కార్యదర్శి షాబద్దన్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎల్లయ్య, చందు, మంద శ్రీకాంత్, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతిరెడ్డి,తిరుపతిరెడ్డి,అనిల్,ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, ఫిషర్మెన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటేష్,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఉడుత ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మండల మాజీఅధ్యక్షులుజయంత్,జగన్,నాయకులు హరిబాబు, సలీం పాల్గొన్నారు.

## రాజ్యాంగం రాసిన చేతులతోనే రాజ్యాధికారం సాధిద్దాం

**రాయపోల్ ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి** భారతదేశంలో స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం రాజ్యాంగం కల్పించిన హక్కులు, ఫలాలు ప్రజలందరికీ సమానంగా పొందే సమసమాజ నిర్మాణమే బాబా సాహెబ్ అంబేద్కర్ లక్ష్యమని, ఆయన ఆశయాలు ఆచరించినప్పుడే మనం ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళని జర్నలిస్ట్ పుట్ట రాజు అన్నారు. సోమవారం డా.బీ.ఆర్.అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ దిశా నిర్దేశంతోనే ఈ దేశ పరిపాలన నడవడిక కొనసాగుతుంది. అంబేద్కర్ అంటే కేవలం ఒక వర్గానికి పరిమితం చేయడం సిగ్గుచేటు. ఈ దేశ ప్రజల కోసం తన ప్రాణాలను కుటుంబాన్ని సైతం త్యాగం చేసి రాజ్యాంగాన్ని రచించడం జరిగింది. ఆయన రాసిన రాజ్యాంగమే ఈ దేశానికి మార్గదర్శకంగా దిశానిర్దేశం చేస్తూ భారత పరిపాలన కొనసాగుతుంది. మానవులకు హక్కులు చట్టాలను కల్పించి సమ సమాజ నిర్మాణం కోసం మానవులందరూ సమానమని నిచ్చెన మెట్ల వ్యవస్థను తొలగించడానికి అహర్నిశలు కృషి చేశారు.దళితులను అంటరాని వారిగా చూసి ఊరికి దూరంగా వెలివేసి సాటి మనిషిని కూడా మనిషిలాగా చూడని అసమాన భారతదేశంలో ఎన్నో పోరాటాలు చేసి దళిత బహుజనులకు స్వేచ్ఛ సౌభ్రాతృత్వం సమానత్వం కల్పించారు. ఈ దేశంలో ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిన ఘనత అంబేద్కర్ గారిది. కుల మత ధనిక పేద తేడాలు లేకుండా ప్రతి ఒక్కరికి ఒకే ఓటు ఒకే విలువ కల్పించడం ద్వారా నేడు అగ్రకుల నాయకులు కూడా దళితుల ఇంటికి వచ్చి ఓటు అడుకుంటున్నారు. అలాంటి మహనీయుడిని ప్రపంచ దేశాలు సముచిత స్థానం ఇచ్చి గుర్తిస్తే ఈ దేశంలో మాత్రం ఒక వర్గానికి పరిమితం చేయడం అగ్రకుల దురహంకారమన్నారు. దళిత బహుజనులు చైతన్యవంతమై రాజ్యాధికారం కోసం పోరాడాలి. రాజ్యాధికారంలోకి రానీ జాతి అంతరించిపోతుందని అంబేద్కర్ పేర్కొన్నారు. ఓటును అమ్ముకో కూడదని సరైన నాయకుడు ఎన్నుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. రాబోయే రోజులలో నూటికి 85 శాతం ఉన్న జనాభా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అగ్రకుల పేదలందరూ ఒక తాటిపైకి వచ్చి రాజ్యాధికారాన్ని సాధించుకోవాలి.

### పోరాడితేనే హక్కులను సాధించుకోగలం

సంస్కృతిక విప్లవంతోనే సమసమాజ స్థాపన సాధ్యమవుతుంది. రాజ్యాంగం రాసిన చేతులతోనే రాజ్యాధికారం సాధించుకోవాలి. బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితమే త్యాగాలతో కూడుకున్నదని, ఆయన జీవితమే ఒక పోరాటం. చదువు, సాంస్కృతిక విధానాలే మన భవిష్యత్తును నిర్దేశిస్తాయి.పరి పాలన నడపాలన్న, బ్యూరోక్రసీ, న్యాయవ్యవస్థ, పత్రికా స్వేచ్ఛను రూపొందించడం గొప్పవిషయం. మహిళల హక్కులను సాధించడం కోసం అంబేద్కర్ తన న్యాయ శాఖ మంత్రి పదవికి రాజీనామా చేశారు. పోరాడితేనే దళిత బహుజనుల హక్కులను సాధించుకోగలరు. బానిసలుగా బతకడం కంటే తిరుగుబాటు చేసి హక్కులు సాధించుకోవాలని అంబేద్కర్ సూచించారు.అంబేద్కర్ అందించిన ఓటు హక్కు అనే ఆయుధాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలి తప్ప అమ్ముకోరాదు, గుంజు కుంటున్నారని ఆరోపించారు. మనుధర్మ శాస్త్రాన్ని మంటగలిపి భారత రాజ్యాంగాన్ని ఆచరిస్తూ ముందుకు సాగితేనే హక్కులు సాధించుకోగలరు. అంబేద్కర్ జయంతి, వర్ధంతులకు విగ్రహాలకు ఫోటోలకు దండలు వేయడం కాదు ఆయన సిద్ధాంతాన్ని ఆచరిస్తూ ఆయన చూపిన మార్గంలో నడిచినప్పుడు ఆయనకు మనమిచ్చే ఘన నివాళి.



పుట్టరాజు
రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు

## రాజీవ్ యువ వికాస్ దరఖాస్తు తేదీని పొడిగించాలి

### డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సైదులు



**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 13( ప్రజా జ్యోతి ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఇస్తున్న రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తుకు తేది పొడిగించాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్దం సైదులు ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి కులం ఆదయ ధ్రువపత్రాల కోసం దరఖాస్తు చేసుకొని సర్టిఫికెట్ రాక అనేకమంది యువత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ప్రభుత్వం 14 తేదీ సోమవారం రోజు గడువు ముగియనున్నది కానీ మూడు రోజులు వరుసగా సెలవులు రావడం వల్ల సర్టిఫికెట్లు అందక అనేకమంది దరఖాస్తు చేసుకోలేదని ప్రభుత్వం తేదీని పొడిగించాలని ఆయన డిమాండ్ చేశారు రాష్ట్రంలో లక్షలాదిమంది యువత దరఖాస్తు చేసుకోవడం వల్ల సర్వర్ బిజీ అని ఒక్కొక్క దరఖాస్తుకు అర్ధగంట పైన సమయం పట్టడం వల్ల ఇంకా అనేకమంది దరఖాస్తు కోసం ఎదురుచూస్తున్నారని ఆయన తెలిపారు ఆన్లైన్ చేసిన తర్వాత ఎంపీడీవో కార్యాలయంలో సెలవుల వల్ల చాలామంది అందించలేదని కావున ప్రభుత్వం అందరూ అందించేందుకు మరింత గడువు ఇవ్వాలని కోరారు

## సహాయక చర్యలు వేగవంతం

**-కొనసాగుతున్న బండరాళ్ల తొలగింపు**

**-టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి**






**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి** శ్రీశైలం ఎడమ గట్టు కాలువ ఎస్ ఎల్ బి సి, సొరంగంలో జరిగిన ప్రమాద ఘటన నేపథ్యంలో, ప్రమాద స్థలం సమీపంలోని పెద్ద పెద్ద బండ రాళ్లను ఎస్కవేటర్ సహాయంతో విచ్చినం చేసి, లోకో ట్రైన్ ద్వారా బయటికి తరలిస్తున్నట్లు %బాదీఖ% టన్నెల్ ప్రత్యేకాధికారి శివశంకర్ లోతేటి తెలిపారు.ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం దోమలపెంట గ్రామంలో గల ఎస్ ఎల్ బి సి, టన్నెల్ ఇన్లెట్ 1 ఆఫీస్ వద్ద సహాయక బృందాల ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శివశంకర్ లోతేటి మాట్లాడుతూ సొరంగ ప్రమాదంలో చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు చేపడుతున్న సహాయక చర్యలలో దినదినంగా పురోగతి సాధిస్తున్నట్లు,తెలియజేశారు.సహాయక చర్యల్లో భాగంగా కన్వేయర్ బెల్ట్ మరమ్మతులు, వెంటిలేషన్ పొడిగింపు,మట్టి తవ్వకాలు,టిబిఎం భాగాలను కత్తిరించే పనులు,స్టీలు ను బయటకు తరలించే పనులు,ఊట నీటిని బయటకు పంపించే పనులు జరుగుతున్నాయని,సహాయక బృందాలు నిర్విరామంగా టన్నెల్ లో సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్లు ఆయన వివరించారు.

ఎస్ ఎల్ బి సి, సొరంగంలో సహాయక బృందాలు తమ సహాయక చర్యల ద్వారా మట్టి తవ్వకాలకు ఏర్పడే ఆటంకాలను నివారించేందుకు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని,సహాయక చర్యలు నిరాటంకంగా కొనసాగేలా ప్రతి చిన్న అంశంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.ప్రమాద ప్రదేశానికి చేరుకునే మార్గాన్ని త్వరితగతిన పూర్తి చేయడం ద్వారా, సహాయక చర్యల వేగం పెరిగే అవకాశం ఉందని తెలిపారు.టన్నెల్ లోపల సహాయక చర్యలు అత్యంత సమగ్రంగా,ప్రణాళికబద్ధంగా సాగుతున్నట్లు తెలిపారు.జియోగ్రాఫికల్ సర్వే ఆఫ్ ఇండియా కు చెందిన శాస్త్రవేత్తలు, నీటిపారుదల శాఖ నిపుణులు, టన్నెల్ నిర్మాణాల్లో అనుభవం కలిగిన ఇంజినీర్లు, మరియు ఇతర సంబంధిత శాఖల నిపుణుల సూచనలు,సలహాలను అనుసరిస్తున్నామన్నారు. ప్రతి చిన్న అంశాన్ని కూడా సాంకేతికంగా విశ్లేషిస్తూ,భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా సహాయక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. టన్నెల్ లోపల వాతావరణం,మట్టినిల్వ,నీటి ప్రవాహం తదితర అంశాలపై నిత్యం పరిశీలనలు చేయబడుతున్నాయని,దాని ఆధారంగా తదుపరి చర్యలు వేగవంతంగా తీసుకుంటున్నామని పేర్కొన్నారు.సమీక్ష సమావేశంలో సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, ఎస్ డి ఆర్ ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, జేపి కంపెనీ సీనియర్ ప్రాజెక్టు ఇంజనీర్ సంజయ్ కుమార్ సింగ్,హైడ్రా ధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలలో ఇచ్చిన హామీలను పూర్తి చేయాలి

**-సూర్య శివశంకర్ గౌడ్ డిమాండ్**



**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి** ఎన్నికలో ఇచ్చిన హామీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి చేయాలనీ ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య శంకర్ గౌడ్ అన్నారు.లక్ష్మణాచారి భవన్ లో నిర్వహించిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ రైతులకు రైతు భరోసా,రుణమాఫీ పూర్తిగా చెయ్యాలి, రైతులకు వ్యవసాయ పనిముట్లు సబ్సిడీ రుణాల కింద ఇవ్వాలని,రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని,పిడుగు పడి చనిపోయిన కుటుంబాలకు ఒక్కొక్కరికి 10 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి డిమాండ్ చేసారు.తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షుడు వేనెపల్లి రవీందర్ మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ చట్టం ద్వారా నిర్వహిస్తున్న ఉపాధి పనిని 300 రోజులు పని కల్పించాలి,జాతీయ ఉపాధి హామీ పనిని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలి,జాబ్ కార్డు ఉంటేనే రైతులకు రైతు భరోసా ఏడాదికి 12,000 ఇస్తామనడం సరైన విధానం కాదన్నారు,డిహెచ్పిఎస్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీపతి మాట్లాడుతూ,అంబేద్కర్ అభయస్థ అని వెంటనే అమలు చేయాలి,ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కడ్బందిగా అమలు చేయాలి,ఎస్సీ వాడలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని,ఇందిరమ్మ ఇల్లు ఎస్సీలకు ఇవ్వాలని,రాజీవ్ యువ వికాసాన్ని ఏ రాజకీయ జోక్యం లేకుండా పకడ్బందీగా నిరుద్యోగ యువకులకు ఇవ్వాలన్నారు.బీసీల సాధన సమితి జిల్లా ఉపాధ్యక్షుడు బి.శ్రీనివాసులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 42% రిజర్వేషన్ అమలు చేయాలని,మతాల పేరా రాజకీయాలను చేయ రాదనీ అన్నారు.కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ఏ ఐ కె ఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు, పి కృష్ణాజి, నాయకులు నిరంజన్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు బుగ్గ స్వామి, ఏఐవైఎఫ్ ఉపాధ్యక్షులు కేశముల శివకృష్ణ బాలపీర్, ధా0గట్ల వెంకటస్వామి పాల్గొన్నారు.

## రాబోయే స్థానిక ఎన్నికల్లో గ్రామ గ్రామాన బిజెపి జెండా ఎగురవేయాలి

**-మాజీ ఎంపిటిసి బలరాం రెడ్డి**



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి):** భారతీయ జనతా పార్టీ 45 వ ఆవిర్భావ వేడుకలు మరియు భారత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పేయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా భాగంగా నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం పంచాలింగాల్ గ్రామంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంనిర్వహించడం జరిగింది భారత ప్రధాని నరేంద్ర మోడీ గారుపిలుపు మేరకు గావ్ ఛలో బస్తీ ఛలో కార్యక్రమంలో భాగంగా పంచాలింగల్ గ్రామంలో నాయకులు మరియు కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వ లబ్ధిదారుల దగ్గర కు వెళ్లి వివిధ పథకాలగురించి వివరించడంతోపాటు గ్రామంలో ర్యాలీ నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు నాయకులు సమిష్టిగా పని చేసి విజయం సాధించాలని కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు సంగంబండ బలరాం రెడ్డి, మరియు బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు దేవారింటి నర్సింహ రెడ్డి, బీజేపీ మఖ్తల్ తాలూకా కన్వీనర్ కర్ని స్వామి,రూరల్ మండలా అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి మరియు బీజేపీ మాజీ కౌన్సిలర్ చీరాల సత్యనారాయణ, నర్సిరెడ్డి లక్ష్మీపతి, బాలరాజ్ గౌడ్,శివ లింగం, వెంకటప్ప, మరియు గ్రామస్తులు యువకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నల్లమల్ల వాసికి భారత్ విభూషణ్ అవార్డు అందజేత








- **ఉమామహేశ్వర ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందజేసినందుకు**
- **ఆలయ మాజీ చైర్మన్ కందూర్ సుధాకర్ కి అవార్డు ప్రధానం**
- **విజన్ నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్ సంస్థ**

**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రానికి చెందిన కందూరు సుధాకర్ శ్రీశైలం ఉత్తర ద్వారకంగా బాసిల్లుతున్న ఉమామహేశ్వర క్షేత్ర మాజీ చైర్మన్ కందూరు సుధాకర్ ఉమామహేశ్వర ఆలయ అభివృద్ధికి ఆయన హాయంలో ఎండోమెంట్ శాఖ ద్వారా 9 కోట్ల రూపాయల నిధుల తో పాటు అన్ని సామాజిక వర్గాల ద్వారా విరాళాలు సేకరిస్తూ, ఆలయ అభివృద్ధికి నిరంతరాయంగా కృషి చేసినందుకు గ్రహించిన విజన్ నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్ సమస్త ప్రతినిధులు ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని, మాజీ చైర్మన్ కందూరు సుధాకర్ కుభారత్ విభూషణ్ అవార్డు ను హైదరాబాద్ రవీంద్ర భారతి లో జరుగుతున్న కార్యక్రమంలో ఆ సంస్థ ప్రతినిధులు కందూర్ సుధాకర్ కి అవార్డు అంద జేయనున్నారు. ఇదిలా ఉండగా నల్లమల్ల వాసి అయిన కందూరు సుధాకర్ కి భారత్ విభూషణ్ 2025 అవార్డు, ఆలయ చైర్మన్ గా కందూరు సుధాకర్ ఉన్నప్పుడు ఉమామహేశ్వర ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందజేసినందుకు అవార్డు వచ్చినందుకు, మాజీ ఆలయ చైర్మన్ కందూరు సుధాకర్ కి అచ్చంపేట నియోజకవర్గ ప్రజలు అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

### చైర్మన్ కందూరు సుధాకర్ హయాంలో ఆలయం అభివృద్ధి ఇలా చెందింది

శ్రీశైలం ఉత్తర ద్వారకంగా భాసిల్లుతున్న శ్రీ ఉమామహేశ్వర ఆలయం చైర్మన్గా కందూరు సుధాకర్ బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రెండు దఫాలుగా చైర్మన్గా విధులు నిర్వహిస్తూ, ఆయన హాయంలో భోగ మహేశ్వరం వద్ద నుంచి భక్తులకు మెట్ల మార్గం ఏర్పాటు చేసి లోతట్టు ప్రాంతంలోని అందాలను వీక్షిస్తూ.. గుట్టపై ఉన్న ఉమామహేశ్వర క్షేత్రానికి చేరుకునే విధంగా నూతన హంగులతో మెట్ల మార్గాలు ఏర్పాటు చేయడంతో పాటు రైలింగ్ ఏర్పాటు చేసి భక్తులు ఎలాంటి వాహనాలు లేని వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెట్లు ఏర్పాటు చేసి భక్తులతో పాటు నియోజకవర్గ ప్రజల అభినందనలు పొందారు. అదేవిధంగా తెలంగాణ ఆంధ్ర, రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర కర్ణాటక భక్తులు శ్రీశైలం వెళ్లే క్రమంలో, మొదటగా శ్రీశైలం ఉత్తర ధారకంగా బాసిల్లుతున్న ఉమామహేశ్వర పరమశివుని ఆలయాన్ని దర్శించుకొని భక్తులు శ్రీశైల మల్లికార్జున దర్శనానికి వెళ్తారు, అట్టి భక్తులకు మధ్యాహ్న భోజనం పరంగా ఇబ్బందులు కలగకుండా అప్పటి ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ సహాయ సహకారాలతో పాటు భక్తుల నుంచి లక్షల్లో విరాళాలు సేకరించి, ఉమామహేశ్వర క్షేత్రంలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసి నిత్య అన్నదానానికి పునాదులు వేసిన ఘనత మాజీ చైర్మన్ కందూరు సుధాకర్ కి దక్కడంలో చైర్మన్ పదవికి వన్నె తెచ్చారు, ఆయన హయంలో భారీగా విరాళాలు సేకరిస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలు కమిటీ సభ్యులతో కలిసి నిర్వహించారు, అదేవిధంగా చైర్మన్గా ఉన్నప్పుడు స్థానిక మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సహాయ సహకారంతో పాటు ఎండోమెంట్ నిధులనుంచి 10 కోట్ల రూపాయల తో వివిధ అభివృద్ధి పనులు ఆలయం వద్ద నిర్వహించారు, ఆయన హాయంలో ఛాలెంజ్గా తీసుకొని ఉమామహేశ్వర కేంద్రంలో నిత్య అన్నదాన కార్యక్రమానికి సత్రం ఏర్పాటుచేసి భక్తులకు నిత్యాన్నదానం ప్రారంభించారు. అదేవిధంగా ఆలయం ముందర భక్తుల వాహనాలు నిలుపుకోవడానికి భారీ పెద్ద మొత్తంలో షెడ్డు ఏర్పాటు చేశారు దీంతో పాటు వీఐపీలు సమీక్ష సమావేశాలు నిర్వహించుకునే విధంగా ఆలయం ప్రాంగణంలో హాలు నిర్వహించారు, ఆలయంలో పెద్ద మొత్తంలో రైలింగ్ తో పాటు స్టోన్స్ భక్తుల సేవార్త టాయిలెట్స్ అన్ని మౌలిక వసతులు మాజీ చైర్మన్ కందూరు సుధాకర్ ఏర్పాటు చేసినందుకుగాను, విజన్ నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్ సంస్థ ఆధ్వర్యంలో నేడు హైదరాబాద్లోని రవీంద్ర భారతిలో కందూరు సుధాకర్ కి భారత్ విభూషణ్ అవార్డ్ దక్కింది. దీంతో నల్లమల్ల వాసుకి అవార్డు రావడం ద్వారా అచ్చంపేట నియోజకవర్గ ప్రజలు మేధావులు కవులు వక్తలు మాజీ చైర్మన్ కందూరు సుధాకర్ కి అభినందనలు నల్లమల్ల ప్రాంతానికి అవార్డు దక్కినందుకు పలువురు హర్షం వ్యక్తం చేశారు

### ఉమామహేశ్వర ఆలయ అభివృద్ధికి నిస్వార్థగా సేవలు అందజేశా మాజీ చైర్మన్ కందూరు సుధాకర్

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం రంగాపూర్ గ్రామ సమీపంలో శ్రీశైలం ఉత్తర ద్వారకంగా భాసిల్లుతున్న ఉమామహేశ్వర క్షేత్రం ఆలయ చైర్మన్ గా ఉమామహేశ్వరుడు కృపాతో లభించిన చైర్మన్ పదవికి, నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా.. నిస్వార్థకంగా ఉమామహేశ్వరుడు సేవలు అందించే విధంగా నాకు అవకాశాలు కల్పించిన ఉమా మహేశ్వరునికి రుణపడి ఉంటూ, అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వ హాయం లో మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ సహాయ సహకారాలతో మరియు దాతల విరాళాల సహకారాలతో పాటు ఎండోమెంట్ సహాయ సహకారాలు ఈవో ఆలయ కమిటీ సభ్యుల సహాయ సహకారాలతో ఆలయ అభివృద్ధికి నిరంతరాయంగా అందుబాటులో ఉంటూ ఆలయ అభివృద్ధి ధ్యేయంగా విధులు నిర్వహిస్తూ, నా జన్మకు ఉమామహేశ్వరునికి సేవ చేసే అవకాశం లభించిందని కందూరు సుధాకర్ వివరణలో తెలిపారు. నేను చేసిన ఆలయ అభివృద్ధికి శివుని కృపతో నాకు ఈ రోజు భారత్ విభూషణ్ అవార్డు దక్కినందుకు చాలా సంతోషంగా ఉందని మాజీ ఉమామహేశ్వర ఆలయ చైర్మన్ కందూరు సుధాకర్ పేర్కొన్నారు. అదేవిధంగా సమాజంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. భవిష్యత్తులో కూడా సేవ చేసే అవకాశాలు దొరుకుతే తూచా తప్పకుండా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని మాజీ చైర్మన్ కందూరు సుధాకర్ వ్యాఖ్యానించారు.

## ఏప్రిల్ 14 నుంచి 20 వరకు అగ్నిమాపక శాఖ వారోత్సవాలు

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి** అగ్నిమాపక శాఖ వారోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 14 నుంచి ఏప్రిల్ 20 తేది వరకు వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు అగ్నిమాపక శాఖ ఒక ప్రకటన లో తెలిపింది.కార్యక్రమాల గోడ,కరపత్రాలను ను జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్ ఆదివారం ఆవిష్కరించారు.వారోత్సవాల్లో భాగంగా మొదటి రోజు ఏప్రిల్ 14 న అగ్నిమాపక శాఖలో పని చేస్తూ చనిపోయిన వారికి రెండు నిముషాల మౌనం పాటించడం, అగ్నిమాపక శాఖ యొక్క స్టాల్స్ ఏర్పాటు చేయడం, 15వ.తేదీన బహిరంగ ప్రదేశాలలో అనగా బస్టాండ్,రైల్వే స్టేషన్,సినిమా థియేటర్లులో అవగాహన కార్యక్రమం చేయడం జరుగుతుందని,16వ. తేదిన నివాస గృహాల సముదాయాల దగ్గర అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,17వ. తేదిన ఇండస్ట్రీస్ అనగా ఎల్పిజి గోడౌన్స్,పెట్రోల్ పంపు ల వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,18వ.తేదిన హాస్పిటల్స్ యందు ఫస్ట్ ఎయిడ్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,19వ తేదిన పాఠశాలలు,కళాశాలల యందు విద్యార్థులకు అగ్నిమాపక శాఖ పైన అవగాహన కల్పించి వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు, చివరి రోజు 20వ తేదిన వారం రోజులపాటు జరిగిన కార్యక్రమాలపై ప్రెస్ మీట్ నిర్వహించడం జరుగుతుందని అధికారులు తెలిపారు.



## మర్హం రెసొనేటింగ్ రెసిలియన్స్ ఆధ్వర్యంలో వాక్ ఏ వేవ్ 2.0..

**బంజారాహిల్స్,ఏప్రిల్13(ప్రజాజ్యోతి) :** ఆత్మీయతతో కూడిన, ఉత్సాహభరితమైన వాక్ ఏ వేవ్ 2.0 కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమంలో 3వేల మందికి పైగా స్వచ్ఛందంగా పాల్గొన్నారు. పాల్గొన్న వారంత ఆటిజంపై అవగాహన, అంగీకారం, సమగ్ర చేర్పునకు సంఘీభావంగా నిలిచారు. మర్హం రెసొనేటింగ్ రెసిలియన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం, కుటుంబాలు, నిపుణులు, ఉపాధ్యాయులు, సోషల్ మీడియా స్టార్‌లు, సంస్కరణవాదుల నుంచి నగరవ్యాప్తంగా అద్భుత స్పందనను పొందిందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటిజాన్ని ఒక లోపంగా కాకుండా, ప్రపంచాన్ని అధ్యయనం చేసే ఒక భిన్నమైన, శక్తివంతమైన విధానంగా అంగీకరించే దిశగా మార్చేందుకు 2కే వాకథాన్‌ను నిర్వహించారు. ఈ నడక ఒక అలగా మారి, న్యూరోడైవర్స్, న్యూరోటిపికల్ వ్యక్తులు కలిసి నడిచి, డ్యాన్స్ చేసే, ఒకే లక్ష్యంతో ఉత్సాహంగా జరుపుకునే సామూహిక వేదికగా మారిందన్నారు. రంగుల హరివిల్లులా కార్నివాల్, ఆటలు, సృజనాత్మక స్టాల్స్ కుటుంబాలను ఎంతో ఆకర్షించాయి. ఈ వేడుకలో ఉత్సాహం, అనుబంధం కలిసిపోయాయి. అభిమానిక యాదవ్, సమ్రాతా సద్వాని, హానా రహ్మాన్, ఫరాజ్ సిద్ధిఖి వంటి ప్రముఖులు వాక్ అంబాసిడర్లుగా చేరారు. వేదిక సాక్షిగా వారంతా ఈ కార్యక్రమానికి మద్దతు తెలిపి, తమ గొంతు కలిపారు.

## పూలె అంబేద్కర్ మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ



**శంషాబాద్ న్యూస్:** గ్రామ యువత క్రీడల్లో కుడా ప్రతిభ సాధించాలి అనే ఉద్దేశ్యం తో అంబేద్కర్ జయంతి సందర్భంగా పెద్దతుప్రా గ్రామం లో గత నాలుగు సంవత్సరాలనుండి అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న వాలీ బాల్ టార్నమెంట్లో పెద్దతుప్రా గ్రామం నుండి 6 జట్లు పాల్గొనడం జరిగింది.విజయం సాధించిన విన్నర్ రన్నర్ ల కు మొదటి బహుమతి నల్లోల్ల మధు, రెండవ బహుమతి నల్లోల్ల సంజీవ లకు నల్లోల్ల చెన్నకేశవ అందించారు ఈ కార్యక్రమం లో షేగు అశోక్, అంకం కుమార్, అంకం రాజు, నల్లోల్ల మహేష్ నల్లోల్ల కృష్ణ, చిర్ర రాజు, మోడీ రాములు నల్లోల్ల అశోక్ మరియు గ్రామ యువత, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# ట్రస్మా మేడ్చల్ జిల్లా కమిటీ ఎన్నిక

**అధ్యక్షులు గా శ్రీకాంత్ రెడ్డిం ప్రధాన కార్యదర్శి గా బిర్రు ఆంజనేయులు**

**కోశాధికారి గా గిరిబాబు ల నియామకం**



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాల యాజమాన్య సంఘం (ట్రస్మా) మేడ్చల్ జిల్లా నూతన కమిటీని ఆదివారం శామీర్ పేట లో జరిగిన ఒక కార్యక్రమంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కాప్రా మండలం కు చెందిన శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కుత్బుల్లాపూర్ కు చెందిన బిర్రు ఆంజనేయులు, కోశాధికారిగా మేడ్చల్ చెందిన గిరిబాబు లను ఎన్నుకున్నారు. ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎన్ రెడ్డి, కోశాధికారి శ్రీకాంత్ రెడ్డి, అధికార ప్రతినిధి రామచందర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లేష్, గౌనె హనుమంత్ రెడ్డి, రాంనర్సయ్య లు హాజరై ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులు ఎన్నికల సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదీర్ఘంగా చర్చలు జరిపిన ఎన్నికల అధికారులు జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు శ్రీకాంత్ రెడ్డి, ఆంజనేయులు మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల సమస్యల పరిష్కారం పై నిరంతరం పాటుపడతామన్నారు. మునుముందు మన ముందు ఎన్నో సమస్యలు ఎదురు కాబోతున్నాయని స్పష్టం చేశారు. వాటన్నిటిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సంఘటితంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను కరస్పాండెంట్లు అభినందనలు తెలిపారు. ఎన్నికల అధికారులుగా రాంచందర్, రాంరెడ్డి వ్యవహరించారు.

# సమస్య చెప్పిన వెంటనే పరిష్కారం

**నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు -**

**కార్పొరేటర్ ముద్దు లచ్చి రెడ్డి గారు**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి :** బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని మైల్ స్టోన్ కాలనీవాసులు కాలనీలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేదని లో వోల్టేజ్ ప్రాబ్లం వస్తుందని తెలియజేయడంతో నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయించాలని కోరడంతో బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ ముద్దు లచ్చి రెడ్డి నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసులు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు కృషి చేసినందుకు కార్పొరేటర్ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ వెంకటేష్, పద్మావతి కాలనీ మాజీ అధ్యక్షులు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రాజిరెడ్డి, ట్రెజరర్ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సునీల్, బాబు, పంచజాను, ఓం ప్రకాష్, అన్నపూర్ణ, వైష్ణవి, స్వప్న, సరిత మరియు పార్టీ డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేవైఎం కార్యదర్శి పవన్ రెడ్డి, డివిజన్ బీజేవైఎం సెక్రటరీ సురేష్ కుమార్ మరియు తదితరులు ఉన్నారు.

## ప్రతి పేధవారి ఇంటికి సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం

**షాబాద్ ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి) :** పేదవాడు మూడు పూటల కడుపునిండా తినాలనే ఆలోచనతో కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుంది మండల అధ్యక్షులు కృష్ణా రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మంగులాల్ నాయక్ అయోధ్యపూర్ తండా గ్రామంలో సన్నబియ్యం పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొందుర్గ్ మండల అధ్యక్షులు కృష్ణా రెడ్డి,కొందుర్గ్ మాజీ వైస్ ఎంపీపీ మంగులాల్ నాయక్, శ్రీను నాయక్ నర్సింలు నాయక్,కృష్ణా రెడ్డి, మధుసుధన్,మాదవులు, గణేష్,సునీల్ కాంగ్రెస్ నాయకులు, తండావాసులు మహిళలు తదితరులు పాల్గొన్నారు...



## సంగం బలోపేతానికి కృషి చేస్తాం

**బీసీ యువగలం అధ్యక్షులు నీరుడి కిరణ్ కుమార్ ముదిరాజ్**



**శేరిలింగంపల్లి, ఏప్రిల్13 (ప్రజాజ్యోతి):** సగర సంగం బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి, బీఆర్ఎస్ సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ దినేష్ చౌదరి, గ్రేటర్ హైదరాబాద్ బీసీ యువగళం అధ్యక్షుడు నీరుడి కిరణ్ కుమార్ ముదిరాజ్ అన్నారు. ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధి రాయదుర్గం సగర (ఉప్పర) సంఘం కార్యాలయం ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి దినేష్ చౌదరి, నీరుడి కిరణ్ కుమార్ ముదిరాజ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సగర సంఘానికి అన్ని విధాలుగా భవిష్యత్‌లో అండగా నిలుస్తామని అన్నారు.రాయదుర్గం సగర సంఘం కార్యాలయానికి ఫర్నీచర్, పలు సామగ్రి వారు అందజేశారు. అనంతరం సగర సంఘం సభ్యుల ఆధ్వర్యంలో వారిని ఘనంగా శాలువాలు, షీల్డ్‌లు అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రాయదుర్గం సగర సంఘం అధ్యక్షుడు బాలరాజు సాగర్, ఉపా ధ్యక్షుడు డిండి పరందాములు సాగర్,డిండి రాము సాగర్, ఇంద్ల నవీన్,బిల్లం శాంతన్,సాయి,వేణు,మహేష్ , రవీందర్ సాగర్, రాజశేఖర్ సాగర్, కురుమూర్తి సాగర్, సగర సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## వీరభద్రేశ్వర జాతర ఉత్సవాలకు హాజరుకావాలని మంత్రికి ఆహ్వానం

రాయికోడ్ ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) : మండల కేంద్రంలో ఈ నెల 17 నుంచి ప్రారంభం కానున్న శ్రీ భద్రకాళి సామెత వీరభద్రేశ్వర స్వామి జాతర ఉత్సవాలకు హాజరుకావాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు ఆలయ నిర్వాహకులు ఆదివారం ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం ఐదు రోజులపాటు కొనసాగే జాతర ఉత్సవాల వివరాలను మంత్రికి వివరించారు. ఆలయ చైర్మన్ ప్రభాకర్ కుల్కర్ణి, ఈవో శివ రుద్రప్ప, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, సర్పంచ్ కేదార్నాథ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో అవిరా డైమండ్ విస్తరణ

**- బిఅవిరా డైమండ్స్ భారతదేశపు ప్రథమ శ్రేణి ల్యాబ్ లో ఉత్పత్తి చేయబడ్డ పర్యావరణ అనుకూల డైమండ్ జ్యువెలరీ బ్రాండ్**

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి): భారతదేశపు అత్యుత్తమ ల్యాబ్ లో ఉత్పత్తి చేసిన డైమండ్ జ్యువెలరీ బ్రాండ్ అయిన అవిరా డైమండ్స్, హైదరాబాద్‌లో తన మొదటి ఎక్స్‌క్లూజివ్ బుటిక్ స్టోర్ ను దుర్గం చెరువు మెట్రో స్టేషన్ సమీపంలో, మాధాపూర్‌లో ప్రారంభించింది. చెన్నై, బెంగళూరు, పుదుచ్చేరి మరియు దుబాయ్‌లలో విజయవంతమైన తర్వాత ఇది సంస్థ యొక్క ఎనిమిదవ స్టోర్. ఇప్పుడు, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలో మరిన్ని 10 స్టోర్లతో తన విస్తరణను కొనసాగించేందుకు అవిరా సిద్ధమవుతోంది. అవిరా డైమండ్స్ 2021లో శ్రీ సురేష్ జైన్ ఆధ్వర్యంలో, పూజా గోల్డ్ ప్యాలెస్ కు అనుబంధంగా స్థాపించబడింది. అత్యాధునిక ల్యాబ్‌ల్లో, నైతిక ప్రమాణాల ప్రకారం గనులను తవ్వకుండా పర్యావరణహితంగా, ల్యాబ్‌లలో ఉత్పత్తి చేయబడే ఈ వజ్రాలు అత్యున్నత నాణ్యతతో రూపుదిద్దుకుంటాయి. ల్యాబ్ లో ఉత్పత్తి చేసే వజ్రాలు భూమిలో తవ్వే వజ్రాలకు ప్రత్యామ్నాయంగా, ప్రకృతికి హానికరం కాకుండా ఉంటాయి. ఇవి అదే రసాయన, భౌతిక, ఆప్టికల్ లక్షణాలతో ఉంటాయి, కానీ దాదాపు 70% తక్కువ ఖర్చుతో లభిస్తాయి. ప్రకృతి పట్ల బాధ్యతతో కూడిన డైమండ్ల భావన నన్ను గాఢంగా ఆకట్టుకుంది. దీని ద్వారా పరిశ్రమలో పెద్ద మార్పు తీసుకురాగలమని తెలుసుకున్నాం. హైదరాబాద్‌లో మా తొలి స్టోర్‌తో, నగల వైభవానికి ప్రసిద్ధిగాంచిన ఈ నగరానికి అవిరా యొక్క ప్రత్యేకతను అందించడంలో గర్వంగా ఉంది అని సంస్థ వ్యవస్థాపకులు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సురేష్ జైన్ అన్నారు. స్టోర్ ఫ్రాంచైజీ భాగస్వాములు డాక్టర్ శిల్పా రెడ్డి కొల్లా మరియు కొల్లా అరవింద్ రెడ్డి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# వక్ బోర్డు బిల్లు వెంటనే వెనక్కి తీసుకోవాలి

**మోడీ జాకీర్ కాదు, దేశం అందరిదీ: డా. సయ్యద్ జహంగీర్**



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి): వక్ బోర్డ్ బిల్లు వెంటనే మోడీ వాపస్ తీసుకోవాలి, ఈ దేశం మోడీ జాకీర్ కాదు, ఈ దేశం అందరిదీ మైనార్టీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ జహంగీర్ హుస్సేన్ జగద్గిరిగుట్టలో ముస్లిం మైనార్టీల సమావేశం జరిగింది ఈ సమావేశంలో రాష్ట్రీయ దళిత సేన మైనార్టీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ జాంగిర్ హుస్సేన్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం మోడీ సర్కార్ ఆర్ఎస్ఎస్ విధానాలకు అనుకూలంగా భారతదేశంలో ఉన్న మైనార్టీ మతాలపై దాడి చేయనికి చూస్తుందని వక్ బోర్డ్ భూములను స్వాధీనం చేసుకోవాలని చూస్తుందని దీనిపై ముస్లింల ఐక్యంగా ఉండి పోరాడాలని పిలుపునిచ్చారు భారతదేశం మోడీ జాకీర్ కాదని ఈ దేశం కోసం ముస్లింలు హిందువులు సిక్కులు క్రైస్తవులు సర్వ మతాలవారు స్వాతంత్ర పోరాటంలో ప్రాణాలు త్యాగం చేశారని గుర్తు చేశారు ఈ సమావేశంలో ఐఎన్టీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్రీయ దళిత సేన ఓబిసి జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ ఓబీసీ జాతీయ ఉపాధ్యక్షులు ఏం జనార్ద అక్బర్ హుస్సేన్ సయ్యద్ అన్వర్ సల్మాన్ తదితరులు పాల్గొన్నారు

# భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవంలో భాగంగా విగ్రహ శుద్ధి



కంటెస్టెడ్ ఎమ్మెల్యే శేరిలింగంపల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జ్ రవికుమార్ యాదవ్ బీజేపీ గావ్ చలో బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా

శేరిలింగంపల్లి,ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి): భారతరత్న డా. బి. ఆర్. అంబేద్కర్ గారి జయంతి ఉత్సవాలను (ఏప్రిల్ 13 నుండి 25 వరకు) పురస్కరించుకుని, శేరిలింగంపల్లి నియోజకవర్గం, హాఫీజ్ పేట్ డివిజన్, అంబేద్కర్ నగర్‌లో, హాఫీజ్ పెట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా కంటెస్టెడ్ ఎమ్మెల్యే , శేరిలింగంపల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జ్, రవికుమార్ యాదవ్ గారు పాల్గొని ,డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని శుభ్రం చేసి నివాళులు అర్పించడం జరిగింది,రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ....బాబాసాహెబ్ అంబేద్కర్ కలలు కన్న , సమాజంలో ప్రతీ ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించాలనే దిశగా సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్ అనే నినాదంతో వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అనునిత్యం కృషి చేస్తోంది,డా.బిఆర్, అంబేద్కర్ ఆశయాలు తరతరాలకు ప్రేరణ, ప్రజాస్వామ్యం, విద్య, సామాజిక సమానత్వం పట్ల ఆయన చూపిన అంకితభావం, నవ భారత పరిపాలనను ఆదర్శంగా నిలుస్తోంది, మోదీ నాయకత్వంలో ఆయన వారసత్వం కేవలం జ్ఞాపకంగా కాదు, కార్యరూపంలో కొనసాగుతోంది అని అన్నారు,ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు రాచమళ్ల నాగేశ్వర్ గౌడ్ , బీజేపీ రాష్ట్ర మాజీ కౌన్సిల్ మెంబర్ కలివేముల మనోహర్ , బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ , బిజెపి జిల్లా గీత సెల్ కన్వీనర్ రవి గౌడ్,బీజేపీ మజ్దూర్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆళ్ల వరప్రసాద్ , మియాపూర్ డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షులు మాణిక్ రావు, మియాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్,బిజెపి ఎస్టి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి విజేందర్ సింగ్,బిజెపి నాయకులు జగదీశ్వర్ గౌడ్,శ్రీనివాస్ యాదవ్, పవన్ కుమార్,సత్యనారాయణ రాజు,బాబు రెడ్డి , అశోక్,రవి ముదిరాజ్,మహేష్ కుమార్,నవీన్ , రామ్ రెడ్డి,వెంకటేశ్వర్లు,సుబ్బారావు, యాదగిరి,నరసింహా,రామారావు,రాజ్ కుమార్,కిరణ్ , వెంకట్,ఇతరులు పాల్గొన్నారు.

# సి.ఎం.ఆర్ లెగసీ ఆఫ్ జ్యువలరీ వెబ్ సైట్ క్యారెట్ కాయిన్ ప్రారంభం..

సోమాజిగూడ,ఏప్రిల్13(ప్రజాజ్యోతి) : ఎన్నో సంవత్సరాలుగా సాంప్రదాయమైనా, ఆధునిక పద్ధతిలో నాణ్యమైన, నమ్మకం తో కూడిన బంగారు ఆభరణాలను తయారుచేస్తూ ప్రజల ఆధారాభిమానాలతో విశేష సేవాలందిస్తున్న సి.ఎం.ఆర్ లెగసీ వారు ఇప్పుడు నూతనంగా సిఎంఆర్ జ్యువలరీ వెబ్ సైట్ క్యారెట్ కాయిన్ అనే ను ప్రముఖ సింగర్ సునీత, యాంకర్ సుమ గారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అల్లాకా సత్యనారాయణ (సిఎండి), సునీతా కుమారి అల్లాకా (మేనేజింగ్ డైరెక్టర్), అల్లాకా గనేశ్వర్ (మేనేజింగ్ డైరెక్టర్) అల్లాకా రోహన్ (మేనేజింగ్ డైరెక్టర్) పాల్గొన్నారు. వెబ్ సైట్ లో 10,000 కంటే ఎక్కువ డిజైన్స్ తో కూడిన సంప్రదాయ అధునాతన ఆభరణాలు అందుబాటులో ఉంటాయని, ముఖ్యంగా ఆభరణాలను అభిమానించే అమెరికా , లండన్ , ఆస్ట్రేలియా ఇంకా ప్రపంచ దేశాలలో ఉండే ఎన్ ఆర్ ఐ కస్టమర్ ల కోసం ఈ వెబ్ సైట్ ను అందుబాటులో కి తీసుకొచ్చినట్లు చెప్పారు.. ఇక పై నాణ్యమైన నమ్మకమైన బంగారు




ఆభరణాలను ఎటువంటి ఇబ్బంది లేకుండా ఆన్ లైన్ లో షాపింగ్ చెయ్యొచ్చు. ఈ ఆవిష్కరణలో సింగర్ సునీత, యాంకర్ సుమ గారు “క్యారెట్ కాయిన్”ని పరిచయం చేశారు.



## రాజ్యాంగాన్ని మార్పులు చెయ్యాలని అనుకోవడం అవివేకం

**కూకట్ పల్లి, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) :** కూకట్పల్లి నియోజకవర్గంలో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం విస్తృతంగా కొనసాగుతోంది. కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా కార్యక్రమాన్ని ముందుకు నడిపిస్తున్నారు. ఆదివారం అల్లాపూర్ డివిజన్లో కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రాజ్యాంగ మూలసూత్రాన్ని మార్చాలని అనుకోవడం అవివేకమన్నారు. లోక్ సభలో గాంధీజీ, అంబేద్కర్ గురించి అమిత్ షా మాటల తీరుపై ఆయన ఆగ్రహించారు. రాజ్యాంగాన్ని మార్చాలన్న బిజెపి తీరును వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని తీసుకుందన్నారు. రాజ్యాంగాన్ని మార్చడానికి కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించబోదని ఆయన తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలోకోఆర్డినేటర్ ఉజ్మా షాకీర్ , టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సేరి సతీష్ రెడ్డి, విటల్ రెడ్డి, జమీర్, డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, మస్తాన్ రెడ్డి, జమీర్, బర్కత్ అలీ, నరసింహ, మహిళా బ్లాక్ అధ్యక్షురాళ్లు, డివిజన్ అధ్యక్షురాళ్లు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యూఐ, మహిళ కాంగ్రెస్, అనుబంధ సంఘాల ప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నేతలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీగా అవకాశం కల్పించండి

**కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డికి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ యాదగిరి గౌడ్ విజ్ఞప్తి**



**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి):** భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు,సీనియర్ నాయకులు బోడ.యాదగిరి గౌడ్( లక్ష్మీ ప్రియ యాదగిరి గౌడ్ ) ఆదివారం కేంద్ర మంత్రి గంగపురం కిషన్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.తాను రంగారెడ్డి జిల్లా బిజెపి పార్టీ కార్యవర్గ సభ్యునిగా రంగారెడ్డి జిల్లాలో బిజెపి పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేస్తున్నానని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు.బిజెపి పార్టీ రాష్ట్ర కమిటీ పార్టీపరంగా ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చిన పార్టీ శ్రేణులను సమాయత్తం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందన్నారు. రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడిగా తన సేవలను గుర్తించి రంగారెడ్డి జిల్లా బిజెపి పార్టీ జనరల్ సెక్రటరీగా తనకు అవకాశం కల్పిస్తే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లడమే కాకుండా,రంగారెడ్డి జిల్లాలో పార్టీ నాయకులను శ్రేణులను సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని కేంద్రమంత్రి కి లక్ష్మీ ప్రియ యాదగిరి గౌడ్ విజ్ఞప్తి చేశారు.

## హెచ్ఏఎల్ పరిశ్రమలో ఘనంగా ఓబీసీ కార్మిక సంఘం 30 వార్షికోత్సవం



**ముఖ్యఅతిథిగా హెచ్ ఎఎల్ డైరెక్టర్ రామ్మోహన్ రావు**

**బాలానగర్, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) :** హైదరాబాద్ హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం తమ 30వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. ఆదివారం ఈ వేడుకలో సంఘీభావం, స్మృతి, సామాజిక న్యాయం ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. సంఘం అధ్యక్షుడు రవి కుమార్ ముదిరాజ్ నాయకత్వంలో హెచ్ఏఎల్ కార్మాగారం నుండి వివిధ స్థాయిల్లోని ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. హెచ్ఏఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామ్మోహన్ రావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. వేడుకల ముఖ్య అంశాలు మహాత్మా జ్యోతి రావు పూలేకు నివాళులు అర్పించడంతో ప్రారంభమయ్యాయి. పూలే విగ్రహానికి పూలమాలలు వేసి, ఆయన ఆశయాలను స్మరించుకున్నారు. సామాజిక న్యాయం, సమ్మిళితత్వం పట్ల సంఘం యొక్క నిబద్ధతను ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. అనంతరం, హెచ్ఏఎల్ కర్మాగారంలోని ఉద్యోగులు, అధికారులు, తాత్కాలిక సిబ్బంది, కాంట్రాక్ట్ కార్మికులు, అప్రెంటిస్లందరికీ ఒక ఉత్సవ భోజనం ఏర్పాటు చేశారు. ఇది ఉద్యోగుల మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని, ఐక్యతా భావాన్ని పెంపొందించింది. ఈ సందర్భంగా రవి కుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ, హెచ్ఏఎల్ లో ఓబీసీ ఉద్యోగుల సంక్షేమం, ప్రయోజనాలను ప్రోత్సహించడంలో సంఘం యొక్క మూడు దశాబ్దాల ప్రయాణాన్ని వివరించారు. తమ లక్ష్యాలను సాధించడంలో ఐక్యత, సామూహిక కృషి యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కిచెప్పారు. సంఘం సభ్యులందరికీ, నిరంతర మద్దతు అందించిన హెచ్ఏఎల్ యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ వార్షికోత్సవ వేడుకలు సంఘం యొక్క సభ్యుల శ్రేయస్సు పట్ల హెచ్ఏఎల్ లో సామరస్యపూర్వకమైన, సమ్మిళితమైన పని వాతావరణాన్ని పెంపొందించడంలో దాని పాత్రను పునరుద్ఘాటించాయి. ఈ కార్యక్రమానికి ప్రధాన కార్యదర్శి మధుసూదన్, చలం, కె.వి. రవి కుమార్, శాంతి, భాగ్య, చిన్నయ్య ఇతరులు అధ్యక్షత వహించారు.

## ప్రైవేటు ఉద్యోగ కార్మికులకు అండగా ఉంటాం

**పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) :** ప్రైవేటు ఉద్యోగ కార్మికులకు ఎల్లవేళలా అండగా ఉంటామని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోగల పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ కార్యాలయంలో తెలంగాణ ప్రైవేటు ఉద్యోగ సంఘం డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గంధం రాములు తో కలిసి పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రైవేట్ రంగంలో పని చేస్తున్న ప్రైవేటు ఉద్యోగుల, కార్మికుల సంక్షేమం కోసం గత 15 సంవత్సరాల నుంచి కృషి చేస్తున్న తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం రాష్ట్ర కమిటీ 2025 డైరీని ఆవిష్కరించుకోవడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న ప్రైవేటు ఉద్యోగులు, ప్రైవేటు టీచర్లు, ఐటి లో పనిచేస్తున్న ఐటీ ఉద్యోగులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, మీకు ఏ చిన్న సమస్య ఎదురైన తప్పకుండా పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు గంధం రాములు, సంఘం ఐటి విభాగం రాష్ట్ర అధ్యక్షులు కట్ట రవికుమార్ గుప్తా, మీడియా విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర యాకయ్య, ప్రైవేట్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు పి వై రమేష్, మున్సిపల్ కార్మికుల విభాగం అధ్యక్షులు గ్యార శ్రీనివాస్, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు శ్రావణి రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పుప్ప మన్యం, నాయకులు సంజీవరెడ్డి, నాయినేని చంద్రకాంతరావు, అంబాల మహేష్ కుమార్ గౌడ్, విటల్ ముదిరాజ్, లింగయ్య, రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్ ముదిరాజ్, ఆనందరావు, అంజలి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

**యాచారం ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి):** ధర్మన్నగూడలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డికి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య ఇతర నాయకులు కలిసి పలు సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి అందజేశారు. పెద్ద తుండ్ల ధర్మన్నగూడా మధ్యలోనున్న రోడ్డు కు నిధులు మంజూరు చేయాలని రోడ్డు బాగా లేకపోవడంతో చుట్టూ నాలుగు కిలోమీటర్లు తిరిగి రావలసిన పరిస్థితి నెలకొందన్నారు. బాండేడ్ రైతుల రైతులు పొలాల్లోకి దారి లేక ఇబ్బందిగా వుందని సమస్య పరిష్కారం చేయాలనీ విన్నవించారు. 1991-92లో 22 మంది దళితులు భూమి కొనుగోలు చేసినారని భూ యజమానులు పట్టాలు చేయకుండా ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. సీసీ రోడ్లకు నిధులు మంజూరు చేయాలనీ, 201 మందికి గ్యాస్ సబ్సిడీ రావడంలేదని ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన పేద వారందరికీ ఇవ్వాలని కోరారు. గ్రామంలో ఇండ్ల మీద నుంచి ఉన్న కరెంటు తీగలను తొలగించాలని విన్నవించారు. సమస్యలన్నిటిని తక్షణమే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య మండల కమిటీ సభ్యులు ఎం బాల్ రాజ్ మాజీ సర్పంచి ఎం భాషయ్య మండల రాములు ఎన్ సత్తయ్య ఎం సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని విద్యార్థులు విద్యను కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి

**కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) :** ప్రతి విద్యార్థిని టీచర్ తన సొంత పిల్లల్లా భావించి విద్య నేర్పాలని తద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. కెపిహెచ్బి కాలనీ ఫంక్షన్ హాల్ దగ్గరలో నూతనంగా ఏర్పాటు చేసిన సునీత మెగా స్కూలును రమేష్, కూకట్ పల్లి ఏసిపి శ్రీనివాస్ రావు తో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ విద్యా ప్రమాణాల్లో మార్పులు వస్తున్నాయని వాటిని అందిపుచ్చుకొని విద్యార్థులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల ప్రతినిధులు సునీత, విజయలక్ష్మీ, శివ చౌదరి, నలినీకాంత్, గోవిందు, అస్లాం, ఫణి కుమార్, అశోక్, జ్యోతి, సంధ్య, రజిత తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల15న మన ఆలోచన సాధన సమితి ఆవిర్భావ సభ

**ప్రజా జ్యోతి ఎల్బీనగర్ ప్రతినిధి :** కటకం నర్సింగ్ రావు ఈనెల 15న మంగళవారం నాడు జరిగే నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరిగే మన ఆలోచన సాధన సమితి ఆవిర్భావ మహాసభ విజయవంతం చేయాలని వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు అన్నారు 15న సాయంత్రం 4-00 గం.లకు హైద్రాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో మన ఆలోచన సాధన సమితి ఆవిర్భావ సభకు బి.సి ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు పిలుపునిచ్చారు.

# వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి**



**చేవెళ్ల ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి):** ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, చెవిలో మాజీ సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి అన్నారు. ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలోని మున్సిపల్ పరిధిలో బ్రహ్మకుమారిస్ టీచర్స్ కాలనీ నవ చైతన్య స్కూల్ వెనుక ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయ సహకారంతో ఆక్యుపేషన్ మాగ్నెటిక్, వైబ్రేషన్ తెరపి, సుజోక్ థెరపీ ఆరోగ్య శిబిరాన్ని చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్ వైస్ చైర్మన్ రాములు, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ కేకులపల్లి శ్రీనివాస్ యాదవ్ తో కలిసి ప్రారంభించారు. ఈ వైద్య శిబిరం నేటి నుంచి 17వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు సాయంత్రం నాలుగు నుంచి 8:00 వరకు కొనసాగుతుందని తెలిపారు. ప్రజలంతా ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## చలానా రాసేందుకు ఆపుతున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి కిందపడి నడుపుతున్న వ్యక్తి మృతి

**బాలానగర్, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) :** ట్రాఫిక్ పోలీసులు చాలానా రాసేందుకు ఆపుతున్న ద్విచక్ర వాహనం పై ఉన్న వ్యక్తి తప్పించుకునే క్రమంలో అదృుతప్పి కింద పడడంతో పక్కనుండి వెళ్తున్న బస్సు తల పైన నుండి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాలానగర్ సిఐ నరసింహారాజు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం మధ్యాహ్నం 1 గంటల ప్రాంతంలో జోషి బాబు వయస్సు 35 సంవత్సరాలు, రోడమేస్త్రీ నగర్, షాపూర్ నగర్ లో కార్పెంటర్ గా పనిచేస్తున్నాడు. పంజాగుట్టకు బైక్ మీద వెళుతుండగా ఐడిపిఎల్ టౌన్ షిప్ మెయిన్ గేట్ బాలానగర్ దగ్గరకు చేరుకున్నప్పుడు ట్రాఫిక్ పోలీసులు బైక్ ను తనిఖీ చేయడానికి ఆపారు. జోషిబాబు తప్పించుకోవడానికి ప్రయత్నించాడు. ఆ సమయంలో మెదక్ డిపోలోని ఒక ఆర్టీసీ బస్సు వెనుక టైర్ తలపై ఎక్కి ప్రమాదవశాత్తు మరో బైక్ ను ఢీకొట్టి రోడ్డుపై పడిపోయాడు. అతను అక్కడికక్కడే మరణించాడు. అతని సోదరుడు నాగ ఫణీంద్ర బాలానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ట్రాఫిక్ కానిస్టేబుల్ (గోపా పిసి) పై బిఐపిసి సెక్షన్ 304 ఎ కేసు నమోదు చేసామని తెలిపారు.

# సందడిగా పంజాబీ సాంస్కృతిక మహోత్సవం

**- ప్రేక్షకులను ఉర్రూతలూగించిన ప్రదర్శనలు**



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి):** స్వరం సందడి చేసింది. నృత్యం నయనానందం కలిగించింది. హాస్యం నవ్వులతో హోరెత్తించింది. అయితే, గానం గుండెలను, నాట్యం నయనాలను, హాస్యం హృదయాలను తాకిందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఈ మేళవింపు ప్రేక్షకులకు మధుర క్షణాలను మిగిల్చింది. ఈ అపూర్వ సమ్మేళనం తెలంగాణ పంజాబీ సభ నిర్వహించిన బైశాఖీ మేళాలో సాక్షాత్కరించింది. ఈ ఈవెంట్ నోవోటెల్ హెచ్ఐసీసీ వేదికగా జరిగింది. తెలంగాణ పంజాబీ సభ, తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ సహకారంతో నిర్వహించిన ఈ ఈవెంట్‌కు హాస్పిటాలిటీ భాగస్వామిగా నోవోటెల్ వ్యవహరించింది. ఈ సాంస్కృతిక మహోత్సవంలో ప్రముఖ పంజాబీ గాయకుడు గుర్దాస్ మాన్ తన సంగీత ప్రదర్శనతో ప్రేక్షకులను పరవశింపజేశారు. ఆయన గాత్రం, భావోద్వేగ భరితమైన పాటలు ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి. చండీగఢ్ కు చెందిన శశి ధీమాన్ హాస్య ప్రదర్శన ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించింది. పాటియాలకు చెందిన నృత్య బృందం ప్రదర్శన ప్రేక్షకులతో కూడా నృత్యం చేయించింది. భంగ్రా, గిద్దా నృత్యాలతో వేదికకు ఉత్సాహాన్ని నింపారు. చిన్న, పెద్ద తేడా లేకుండా అందరూ ఎంతో ఉత్సాహంగా గడిపారు. ఈ ప్రదర్శనలు పంజాబీ సంస్కృతిని నగరానికి తీసుకొచ్చిందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఈ సందర్భంగా తెలంగాణ పంజాబీ సభ అధ్యక్షుడు రవీందర్ సింగ్ సర్నా మాట్లాడుతూ ఎంతో పేరుగాంచిన దలేర్ మెహంది, జస్బీర్ జస్సీ, హార్డ్ కౌర్, హన్స్ రాజ్ హన్స్, సుగంధ మిశ్రా, మీట్ బ్రదర్స్, సతీందర్ సర్తాజ్ తదితరాలకు ఆతిథ్యం ఇచ్చామన్నారు. కేవలం ఉత్సవాలకే పరిమితం కాకుండా సమాజ సంక్షేమానికి కూడా కట్టుబడి ఉన్నామన్నారు. విపత్తుల సమయంలో సహాయపడటం, ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం తదితర ఉన్నాయన్నారు. మహిళా విభాగం ఫుల్కరి ద్వారా మహిళా సాధికారతకు తోడ్పడుతున్నామని తెలిపారు. చర్చలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ ఈవెంట్‌కు హైదరాబాద్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల పంజాబీలు హాజరయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో వంశీరామ్ బిల్డర్స్ ఎండీ బీ సుబ్బా రెడ్డి, ప్రీమియర్ ఎనర్జీస్ లిమిటెడ్ చైర్మన్ సురేందర్ పాల్ సింగ్, నీరూస్ చైర్మన్ అవినీష్ కుమార్, ఐఏఎస్ అధికారి అర్వీందర్ సింగ్, తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎండీ ఎన్ ప్రకాష్ రెడ్డి, మాజీ డీజీపీ తేజ్‌దీప్ కౌర్ మీనన్, సుప్రీం కోర్టు సీనియర్ అడ్వకేట్ సునీల్ గాను, జీఓసీ టీఎస్ఏ సబ్ ఏరియా మేజర్ జనరల్ అజయ్ మిశ్రా, తెలంగాణ పంజాబీ సభ మేనేజింగ్ కమిటీ సభ్యుడు గురుచరణ్ సింగ్ బగ్గా, సీఐఎస్ఎఫ్ డీఐజీ ఎస్కే మోహంక, నిమ్స్ న్యూరోసర్జరీ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ వంశీ కృష్ణ పాల్గొన్నారు.

# 1995 1996 విద్యార్థుల ఆత్మీయ కలయిక

**30 ఏండ్ల తరువాత వేడుకలు**



**మొయినాబాద్ ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి ) :** గండిపేట్ మండలం పరిధిలోని వ్యవసాయ క్షేత్రంలో డ్యు డ్రాప్ పార్టీ ఫామ్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించడం జరిగింది, వారంతా పూర్వ విద్యార్థులు 30 ఏళ్ల తరువాత ఒకే వేదిక మీదకు ఉపాధ్యాయులు మరియు పూర్వ విద్యార్థులు 90 కలుసుకొని గురువులను పాదాభివందనం చేసుకొని పూర్వ విద్యార్థులు ఒకరిని ఒకరు అనురాగాలతో పలకరించుకున్నారు, బండ్లగూడ జాగిర్ శ్రీ సరస్వతి విద్యాపీఠంము పాఠశాలలో 1995 -1996 సంవత్సరం బ్యాక్ చెందిన 10వ తరగతి పూర్తి చేసి విద్యార్థులు బయటకు వెళ్లారు, 30 ఏళ్ల తరువాత వారు ఒకే వేదిక మీదకు కలుసుకొని పూర్వ విద్యార్థుల సమ్మేళనం చేసుకున్నారు, గత రెండు రోజులుగా శ్రమించి అందరి పూర్వా విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు, విద్య బుద్దులు చెప్పిన గురువులను ఘనంగా సన్మానం పాదాభివందనం చేశారు, ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు, ఒకరినొకరు కలుసుకొని ఆ రోజులలో అట్ల ఉండే, ఈ రోజు ఇట్లా అయ్యా అనుకొని ఆశ్చర్యపోయే విధంగా అందరిని కూడా ఒకసారి గా చిన్ననాటి జ్ఞాపకాలు యాది చేసుకొని కుటుంబ వివరాలు ఉద్యోగ ఉపాధి కుటుంబ యోగక్షేమాలు, తెలుసుకున్నారు, వారంతా రోజంతా సరదాగా గడిపారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, రామచంద్రారావు, తిరువెంగళం, గొడుగు సత్యనారాయణ, సుధా ప్రవంతి విద్యార్థులు, రవి కాంత్ రెడ్డి, మేకల రవి, మల్లికార్జున రెడ్డి, అడికె ప్రవీణ్ , మల్లారెడ్డి, చంద్రిక, వసంత, శిరీష, కొత్త శ్రీకాంత్ రెడ్డి, నరేష్ రెడ్డి, తదితర విద్యార్థులు పాల్గొన్నారు,

# అధ్యక్షులు గా శ్రీ కాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గా బిర్రు ఆంజనేయులు, కోశాధికారి గా గిరిబాబు ల నియామకం

**కూకట్ పల్లి, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాల యాజమాన్యం సంఘం (ట్రస్మా) మేడ్చల్ జిల్లా నూతన కమిటీని ఆదివారం శాపూర్ పేట లో జరిగిన ఒక కార్యక్రమంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కాప్రా మండలం కు చెందిన శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కుత్బుల్లాపూర్ కు చెందిన బిర్రు ఆంజనేయులు, కోశాధికారిగా మేడ్చల్ చెందిన గిరిబాబు లను ఎన్నుకున్నారు. ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎన్ రెడ్డి, కోశాధికారి శ్రీకాంత్ రెడ్డి, అధికార ప్రతినిధి రామచందర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లేష్, గౌనె హనుమంత్ రెడ్డి, రాంనర్సయ్య లు హాజరై ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులు ఎన్నికల సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదీర్ఘంగా చర్చలు జరిపిన ఎన్నికల అధికారులు జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు శ్రీకాంత్ రెడ్డి, ఆంజనేయులు మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల సమస్యల పరిష్కారం పై నిరంతరం పాటుపడతామన్నారు. మునుముందు మన ముందు ఎన్నో సమస్యలు ఎదురు కాబోతున్నాయని స్పష్టం చేశారు. వాటన్నిటిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సంఘటితంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను కరస్పాండెంట్లు అభినందనలు తెలిపారు. ఎన్నికల అధికారులుగా రాంచందర్, రాంరెడ్డి, సత్యారెడ్డి లు వ్యవహరించారు.

## రెమిడియం లైఫ్ కేర్ విస్తరణకు రైట్స్ ఇష్యూ

**హైదరాబాద్, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) :** ఫార్మాస్యూటికల్ ఇంటర్మీడియెట్స్, స్పెషాలిటీ కెమికల్స్ తయారీ సంస్థ రెమెడియం లైఫ్ కేర్ లిమిటెడ్ ప్రతిపాదిత రైట్స్ ఇష్యూకు బాంబే స్టాక్ ఎక్స్చేంజ్(బీఎస్ఈ) నుంచి ఆమోదం లభించిందని రెమిడియం లైఫ్ కేర్ లిమిటెడ్ హోల్ టైమ్ డైరెక్టర్ ఆదర్శ్ ముంజాల్ ఆదివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వాటాదారుల నుంచి వృద్ధి మూలధనాన్ని సమీకరించడానికి, దాని ఆర్థిక పునాదిని మరింత బలోపేతం చేయడానికి, తయారీ విస్తరణ, ఉత్పత్తి అభివృద్ధి, ప్రపంచ మార్కెట్ వ్యాప్తితో సహా దాని వ్యూహాత్మక కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడానికి ఈ ఆమోదం మార్గం సుగమం చేస్తుందన్నారు.

## 'మైన్ టు మార్వెల్' వజ్రాల ప్రదర్శన ఆవిష్కరించిన తనిష్క్-డి బీర్స్



**హైదరాబాద్, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) :** టాటా గ్రూప్ కు చెందిన భారతదేశ అతిపెద్ద ఆభరణ బ్రాండ్ తనిష్క్, ప్రపంచంలోని ప్రముఖ వజ్రాల సంస్థ డి బీర్స్ కలిసి హైదరాబాద్‌లో ఒక ఆకర్షణీయ సాయంత్రాన్ని ఏర్పాటు చేశాయని తనిష్క్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ పేల్కి చెరింగ్ తెలిపారు. ఆదివారం డి బీర్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అమిత్ ప్రతిహారితో కలసి ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లో 5 లక్షల కుటుంబాలు తనిష్క్‌తో జీవనంలోని సంతోష క్షణాలను పంచుకున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. హైదరాబాద్ ప్రజలు తనిష్క్‌ను ఎల్లప్పుడూ ఆప్యాయంగా ఆదరించి, దీర్ఘకాల బంధాన్ని ఏర్పరిచారన్నారు. వేసవి వివాహ సీజన్‌ను స్వాగతిస్తూ, తనిష్క్ అరుదైన, అమూల్యమైన సహజ వజ్రాలతో తయారైన అందమైన ఆభరణాలను ప్రదర్శించిందన్నారు. ఈ సందర్భంగా తనిష్క్, డి బీర్స్ కలిసి 'మైన్ టు మార్వెల్' అనే వజ్రాల ప్రదర్శనను ఆవిష్కరించారు.

## తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నాం

**హైదరాబాద్, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) :** తెలంగాణలో కెసిఆర్ 11 సంవత్సరాల క్రితం తొలగించిన 26 బీసీ కులాలను తిరిగి తెలంగాణ బీసీ జాబితాలో చేర్చవద్దని ఉన్నత విద్యావంతులైన తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నాం అని తొలగించిన 26 బీసీ కులాల పోరాట సమితి అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. తోటి పేద బీసీ కులాల వారిని ఉమ్మడి రాష్ట్రంలో గత 70 సం.ల నుండి తమతోపాటే నివసిస్తున్న పేదవారిపై పరుష పదజాలం వాడడం సరికాదన్నారు. అధికారంలోకి రాగానే 26 బీసీ కులాలను తొలగించిన పేదల ద్రోహి కెసిఆర్ అని విమర్శించారు. కాంగ్రెస్ తన ఎన్నికల వాగ్దానంగా 26 బీసీ కులాలను అధికారంలోకి వచ్చిన వెంటనే తిరిగి తెలంగాణ బీసీ లిస్టులో చేరుస్తామని హామీ ఇచ్చిందన్నారు. రాష్ట్రం విడిపోతే బీసీలు ఎలా ఓసిలవుతారు? అకస్మాత్తుగా వారు విద్యావంతులు సాంఘికంగా ఉన్నతులు అయిపోతారా? అని ప్రశ్నించారు. 11 ఏళ్ల తర్వాత కూడా ఏపీ ప్రభుత్వం ఉమ్మడి రాష్ట్రంలో బీసీ లిస్టులో ఉన్న ఏ ఒక్క తెలంగాణ బిసి కులాన్ని ఆంధ్రప్రదేశ్ బీసీ జాబితా నుండి ఇప్పటికీ తొలగించలేదన్నారు. ఈ 26 బీసీ కులాలను వెనువెంటనే తెలంగాణ బీసీ లిస్టులో కలిపి 11 సంవత్సరాలుగా అన్యాయం అయిపోయిన కులాలకు ఈ విద్యా సంవత్సరం నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని బీసీ కమిషన్ సత్వరం స్పందించాలని విజ్ఞప్తి చేశారు తొలగించబడిన 26 బీసీ కులాలను తిరిగి బీసీ లిస్టులో చేరుస్తామని వాగ్దానం చేశారని ఆళ్ల రామకృష్ణ గుర్తు చేశారు.

# అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

**పలు గ్రామాల్లో అభివృద్ధి పనులు ప్రారంభం**

**నందివనపర్తిలో సంగెం సత్తయ్య విగ్రహావిష్కరణ**

**ఇచ్చిన హామీ మేరకు ఫార్మా సిటీని రద్దుచేయించాం**

**ఇవ్వని భూములను ప్రభుత్వం లాక్కోవడానికి వీలులేదు**

**హైటెక్ సిటీతో పాటు నాలుగో సిటీగా రానున్న ఫోర్త్ సిటీ**

**సత్తయ్యను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి**



**యాచారం, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి):** అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. పలు గ్రామాల్లో రూ. 75 లక్షల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనుల ప్రారంభంతో పాటు శంకుస్థాపనలు చేశారు. ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆదివారం మల్కీజుగుడలో సిసి రోడ్లు, యూత్ బిల్డింగ్, నందివనపర్తిలో సిసి రోడ్లు, ఓంకారేశ్వర స్వామి దేవాలయంలో పూజలు, ధర్మన్నగూడలో యుజిడీలు, బీసీ కమ్యూనిటీ హాల్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. నందివనపర్తిలో జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ వ్యవస్థాపకులు సంగెం సత్తయ్య విగ్రహవిష్కరణను మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. విగ్రహావిష్కరణ సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అభివృద్ధి సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూనే అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తుంది అన్నారు. హైదరాబాద్ సికింద్రాబాద్ హైటెక్ సిటీ మూడు సిటీలు ఉన్నాయని నాలుగో సిటీగా ఫోర్త్ సిటీ రాబోతుందన్నారు. ఫోర్త్ సిటీతో ఈ ప్రాంతం బ్రహ్మాండమైన అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ ద్వారా ఈ ప్రాంతంలోని చదువుకున్న నిరుద్యోగులు అందరికీ బ్రహ్మాండమైన ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. ఫార్మాసిటీని రద్దు చేయిస్తామని చెప్పామని ఇచ్చిన హామీ మేరకు మూడో రోజే రద్దు చేయించామని పేర్కొన్నారు. ఎవరైతే రైతులు భూములు ఇవ్వలేదు అట్టి భూముల్ని ప్రభుత్వం లాక్కోవడానికి వీలు లేదని అవసరమైతే మార్కెట్ రేట్ కు అనుగుణంగా రైతులను ఒప్పించి తీసుకోవాలని మరో రకంగా రైతులను ఇబ్బంది పెడితే ఊరుకోబోమని విషయాన్నీ ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. పేద ప్రజల సంక్షేమానికి, ప్రజా సంక్షేమాన్ని ఆకాంక్షి సత్తయ్య పనిచేశారని సత్తయ్యను ఆదర్శంగా తీసుకుని యువత ఆయన అడుగుజాడల్లో నడవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు, ఏఎంసీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, మాజీ ఎంపీపీలు రాచర్ల వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, బియన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్1లో 96 ర్యాంకు సాధించిన నాజియా బేగం ను అభినందించిన వనస్థలిపురం సిఐ శ్రీ నివాస్




**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 13 ( ప్రజా జ్యోతి ):** వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో నివసించే షేక్ నజియా బేగం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 2024 నిర్వహించిన గ్రూప్ 1 పరీక్ష ఫలితాల్లో 900 మార్కులకు గాను 488 మార్కులు తెచ్చుకొని 96 ర్యాంకు సాధించిన షేక్ నాజియా బేగం ను వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆదివారం వనస్థలిపురం పోలీస్ స్టేషన్ లో శాలువా కప్పి అభినందించారు. ఈ సందర్భంగా వనస్థలిపురం సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ టీజీపీఎస్సీ లో కష్టపడి చదివి 96 ర్యాంకు సాధించిన నాజియా బేగం ను యువతి, యువకులు ఆదర్శంగా తీసుకొని పోటీ పరీక్షల్లో తమ ప్రతిభ నిరూపించుకొని ఉన్నత స్థానంలో నిలవాలని శ్రీనివాస్ ఆకాంక్షించారు. అనంతరం నాజియా బేగం మాట్లాడుతూ చిన్నప్పటినుండి తాను కష్టపడి చదువుతూ నేడు గ్రూప్ 1లో 96వ ర్యాంకు సాధించడం సంతోషంగా ఉందన్నారు. మహబూబ్ నగర్ జిల్లా, తెలకపల్లి మండలం, గడ్డంపల్లి గ్రామానికి చెందిన షేక్ నజియా బేగం ఒకటవ తరగతి నుండి రెండో తరగతి వరకు గడ్డంపల్లి లో చదువుకొని, అక్కడి నుండి వనస్థలిపురం లో మూడవ తరగతి నుండి ఆరో తరగతి వరకు ప్రశాంతి నికేతన్ హై స్కూల్లో, ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు సిద్ధార్థ హై స్కూల్ లో ఇంటర్మీడియట్ ఎంపీసీ ఐడియా జూనియర్ కాలేజ్ దిల్సుఖ్నగర్ బీఎస్సీ లో ఎం,పీ,ఈ,సి,ఎస్ ఉమెన్స్ కాలేజీలో,ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఏ ఇంగ్లీష్ పూర్తి చేసి నాలుగు సంవత్సరాలు నుండి గ్రూప్ వన్ పరీక్ష లో ఉద్యోగం పొందాలని పోటీపడి సమయం వృధా చేయకుండా కష్టపడి చదివి గ్రూప్ వన్ లో ర్యాంక్ సాధించడం జరిగిందని ఆమె పేర్కొన్నారు.

# స్త్రీ నిధి అప్పులు సకాలంలో చెల్లించాం

□ సోషల్ ఆడిట్ తప్పుడు లెక్కలతోనే తొలగించారు



**తాండూర్ ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి:** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం అల్లాపూర్ గ్రామ మహిళా సంఘంలో వివో ఏ గా విధులు నిర్వహించిన యూసుబ్ అనే వ్యక్తి మహిళా సంఘాలు స్త్రీ నిధి సంస్థ ద్వారా పొందిన అప్పు ను చెల్లించినప్పటికీ అట్టి డబ్బులు జమ చేయడంలో అవినీతి జరిగిందనే ఆరోపణలతో తొలగించిన వివోఏ మరోసారి ఆడిట్ చేయాల్సిందిగా సోషల్ ఆడిట్ బృందంతో పాటు ఉన్నతాది, కార్లకు అప్పులు చేయడంతో తదుపరి విచారణ చేపట్టిన సోషల్ ఆడిట్ బృందం స్త్రీ నిధి సంస్థ ద్వారా మహిళా సంఘాలు తీసుకున్న అప్పు సొమ్ము చెల్లింపులో అవినీతి జరుగ లేదనే విషయం సోషల్ ఆడిట్ బృందం ద్వారానే తెలిపారని వివోఏ యూసుఫ్ ఈనెల 8న జరిగిన మహిళా సమాఖ్య సమావేశంలో వివరించడం జరిగింది. దీంతో స్పందించిన అల్లాపూర్ గ్రామ మహిళా సమైక్య సభ్యులు , అలాగే తాండూర్ ఐకేపీ ఏపిఎం ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నెలరోజుల వ్యవధిలో తిరిగి విధుల్లోకి తీసుకోవడం కోసం అనుమతి వస్తే మాకు ఎలాంటి అభ్యంతరం లేదని మహిళా సంఘం ప్రతినిధులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఇట్టి సమావేశం వచ్చే నెల 13న తిరిగి గ్రామ సంఘం సభ జరుగుతుందని చెప్పారు.

# వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ గా శంకరప్పను నియమించాలి



**బషీరాబాద్ ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం బషీరాబాద్ మండలం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శంకరప్ప ఒక ప్రకటనలో మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నియమించాలని కోరారు వికారాబాద్ జిల్లా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ 20 సంవత్సరాల నుండి అత్యంత సహితంగా ఉన్నాను ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి మాజీ మండల అధ్యక్షుడు పదవిలో ఉండి ఎమ్మెల్యే గెలుపుకు కష్టపడి పనిచేయడం జరిగింది, అత్యంత సన్నిహితుడుగా ఉన్నారు. కష్ట కాలంలో కాంగ్రెస్ పార్టీకి సేవ చేయడం జరిగింది వెనుకబడిన బషీరాబాద్ మండలానికి వికారాబాద్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా శంకరప్పకు అవకాశం ఇవ్వాలని గడ్డం ప్రసాద్ కుమార్ , ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కోరుకుంటున్నామని అన్నారు. ప్రస్తుతం ఎస్సీ సెల్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కోటిపల్లి రాజు కాంగ్రెస్ లో రాష్ట్రస్థాయిలో ఆయనను ఉంచాలని పార్టీ అధిష్టానంలో పేరు వినిపిస్తుంది కాబట్టి జిల్లా ఉపాధ్యక్షునిగా ఉన్నాను, అధ్యక్ష పదవి నిలబెట్టే సాంప్రదాయం ఉంది ఆ సాంప్రదాయం కూడా కాంగ్రెస్ పార్టీలో ఉండే పెద్దలు ఆలోచించాలని అధిష్టానాన్ని కోరుకుంటున్నాను.అధిష్టానం గానీ జిల్లా పెద్దలు తీసుకుని నిర్ణయాన్ని కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి అధిష్టానం నిర్ణయం ప్రకారం నడుచుకుంటానని సూచించారు. జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్ష పదవి తప్పించినట్లయితే అదే జిల్లా తాండూర్ నియోజకవర్గం బషీరాబాద్ మండలం వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శంకరప్పను జిల్లా అధ్యక్ష పదవి నియమించాలని అధిష్టానాన్ని కోరుకుంటున్నానని అన్నారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

-కేంద్రంలోని బిజెపి సర్కార్ అహంకారాన్ని నిలువరిద్దాం

-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జెన్నె నాగప్ప



**తాండూర్ ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ప్రపంచ దేశాలు సైతం గౌరవిస్తుంటే కేంద్రంలోని బిజెపి సర్కార్ మాత్రం భారత రాజ్యాంగాన్ని మారుస్తామంటూ నోటికొచ్చిన మాటలంటున్నారని కాంగ్రెస్ పార్టీ తాండూర్ మండల అధ్యక్షుడు జెన్నె నాగప్ప ఆవేదన వ్యక్తం చేశారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పిలుపుమేరకు జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ అనే నినాదంతో చేపట్ట తలపెట్టిన కార్యక్రమాన్ని తాండూరు మండలం బిజ్వార్,ఖంజాపూర్ గ్రామాలలో భారత రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జెన్నె నాగప్ప మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా 75 సంవత్సరాల క్రితమే పొందుపరిచిన మహాను భావుడన్నారు. భారత రాజ్యాంగమే లేకుంటే కేంద్రంలోని బిజెపి సర్కార్ ఏ విధంగా పదవులు అనుభవిస్తుందో అర్థం చేసుకో వాలన్నారు. కేవలం అగ్రవర్ణాల వారికే పదవులు అనుభవించే దిశగా బిజెపి సర్కార్ అవలంబిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామచంద్ర రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉదయభాస్కర్ రెడ్డి, పండరి, యూత్ కాంగ్రెస్ నాయకుడు జగదీష్, మాజీ సర్పంచ్ జగదీష్,మల్లప్ప,పవర్ చరణ్ సింగ్, నర్సిములు, హనుమంతు, రమేష్, శివకుమార్ తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం

-చలో వరంగల్ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

-ఎల్కతుర్తి సభకు వేలాదిగా వెళ్లేందుకు కార్యకర్తలు సిద్ధం కావాలి

-తాండూర్ మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి




**తాండూరు ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి:** బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించే రజతోత్సవ సభకు తాండూరు నుంచి వేలాదిగా కార్యకర్తలు తరలిరావాలని తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం నాడు తాండూరు పట్టణంలోని అయన నివాసంలో బీఆర్ఎస్ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశం వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగే రజతోత్సవ సభ వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం రోహిత్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించే రజతోత్సవ బహిరంగ సభను పండుగలా నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పటు ఓ చరిత్రలో నిచిపోయేలా కేసీఆర్ హయాంలోని ప్రభుత్వం అభివృద్ధి చేశామని గుర్తుచేశారు. ఇందులో భాగంగా మిషన్ భగీరథ, రైతు బంధు పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపురితమైన హామీలతో అధికారంలోకి వచ్చిందని, ప్రజలకు ఇచ్చిన హామీలలో రుణమాఫీ పూర్తికాలేదని, రైతుబంధు, కళ్యాణలక్ష్మి రూ.1లక్ష రూపాయలు , తులం బంగారం పథకాలు ఏమయ్యాయి అని విమర్శించారు. అర్హులైన వారికి రూ.4 వేల పింఛన్, ఆరు గ్యారెంటీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. హెచ్‌సీయూలో 400 ఎకరాల భూమి కబ్జా చేసేందుకు విద్యార్థులపై లాఠీచార్జి చేశారని, హైదరాబాద్ లో హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూల్చేశారని మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీగా ప్రజాసమస్యలపై బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి రాకేష్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ తాండూర్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు ఆర్ సి గౌడ్, బీఆర్ఎస్ నాయకులు పటేల్ ఉమా శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగా నిర్మాత విగ్రహానికి పాలాభిషేకం చేసిన బిజెపి

-తాండూర్ పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించిన బిజెపి శ్రేణులు

-డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశాన్ని నెరవేరుద్దాం

-రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యు రమేష్

-సీనియర్ నాయకుడు సాయి రెడ్డి( నరేందర్ రెడ్డి)

**తాండూర్ ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి:** భారత రాజ్యాంగా నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచానికి ఆదర్శమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యు రమేష్ కుమార్, గౌతపురం మాజీ ఎంపీటీసీ సీనియర్ నాయకుడు సాయి రెడ్డి (నరేందర్ రెడ్డి) గుర్తు చేశారు. పాత తాండూరు అంబేద్కర్ పార్క్ లో గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలభిషేకం చేసిన బిజెపి నాయకులు అక్కడి నుండి ద్విచక్ర వాహనాలపై ర్యాలీ నిర్వహిస్తూ బస్ స్టేషన్ సమీపంలోని అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యు రమేష్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం నిర్మాత దేశంలోని అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేసి దిశగా చేసిన ఆలోచన విధానం నేడు ప్రపంచమే గర్విస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, సీనియర్ నాయకుడు భద్రేశ్వర్, మాజీ కౌన్సిలర్ బాలప్ప, సీనియర్ నాయకుడు రజిని,ఎస్సీ మోర్చ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## వరంగల్‌లో జరగబోయే రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం,

**- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పి.శ్రీకాంత్ రెడ్డి,**

**ధారూర్ ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి):** వరంగల్ లో బిఆర్ఎస్ పార్టీ నిర్వహించనున్న రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి అన్నారు.ఆదివారం నాడు మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులతో కలిసి చలో వరంగల్ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ........ ఈ నెల 27 న వరంగల్ లో జరిగే రజతోత్సవ బహిరంగ సభలో మండలం నుండి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొని సభను విజయవంతం చేయాలనీ బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 27 ఏప్రిల్ తేదీతో 25 ఏండ్లు కావొస్తున్న శుభ తరుణంలో వరంగల్ లో నిర్వహించబోయే రజతోత్సవ సభకు పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కే.వేణుగోపాల్ రెడ్డి,మండల యువజన విభాగం అధ్యక్షులు జైపాల్ రెడ్డి,హాఫీజ్ శశిందర్ రెడ్డి,లక్ష్మణ్,ఎస్సి సెల్ నర్సిములు,వెంకట్,షన్,మహేష్, శశాంక్, సద్దాం,టౌన్ అధ్యక్షులు యాత్ర గౌడ్,రవి, చిన్నయ్య, చిన్నయ్య గౌడ్,పూర్ పోత్తం ,రహిమతుల్లా ఖాన్,దేవేందర్,పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు దేశభక్తిని అలవర్చుకోవాలి

**మోమిన్ పేట్ ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి :** ప్రతి ఒక్కరూ దేశభక్తిని అలవర్చు కోవాలని బొంబాయి డాక్టర్ పిలుపునిచ్చారు ఆదివారం మోమిన్పేట్ మండల కేంద్రంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని భక్తులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశభక్తిని అలవర్చుకోవాలని అన్నారు ప్రతి శనివారం భక్తులు హనుమాన్ మందిర్ వెళ్లి దర్శనం చేసుకోవాలని అన్నారు గ్రామంలో భక్తులు దేశభక్తి దైవభక్తి ఉండాలి అని అన్నారు బాంబే డాక్టర్ ప్రజలకు డాక్టర్ గా ఉండి ప్రజలకు ఆరోగ్యాలను సరి చేయడం చూడడం పలకరించడం ఎంత ఆప్యాయంగా చూస్తున్నారని ప్రజలు నినాదాలు వినిపిస్తున్నాయి అలాగే ప్రతి దేశభక్తి దైవభక్తి కార్యక్రమాలలో పాల్గొనడం అభినందనీయమని ప్రజలన్నారు హనుమాన్ జయంతి కార్యక్రమంలో పాలుపంచుకోవడం అభినందనీయమన్నారు ఆర్ఎంపీ డాక్టర్ గా పనిచేస్తూ ప్రజల రోగాలను గుర్తించి సరైన మందులు ఇవ్వడంలో ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని ప్రజలు ఉన్నారు ఇలాంటి డాక్టరు మోమిన్ పేట్ లో ఉండడం ప్రజలకు మేలు చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు ఆలయ బృందం తదితరులు పాల్గొన్నారు



## శ్రీ శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మం గారి వీధి నాటకానికి విరాళం అందించిన మారుతి కిరణ్



**పరిగి, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి):** పరిగి మండలం నస్కల్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మం గారి వీధి నాటకం ఆడుతున్నందున మూడవరోజు సందర్భంగా బీజేపీ పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతీ కిరణ్ బూనేటి అందుబాటులో లేని కారణంగా గ్రామ బిజెపి సీనియర్ నాయకుల ద్వారా వీధి నాటకానికి విరాళం అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధి నాటకాల ద్వారా మన ధర్మాన్ని మన సంస్కృతిని కళ్లకు కట్టే విధంగా అందరికీ తెలిసే విధంగా చూపడం శుభపరిణామని, ప్రత్యేకగా నిలిచిన పౌరాణిక నాటకాలను, అందరూ ఆదరించాలని తెలుపుతూ నిర్వాహకులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు వార్ల ఆంజనేయులు, నస్కల్ గ్రామ మాజీ సర్పంచ్ బిజెపి సీనియర్ నాయకులు కాసుల శ్రీనివాస్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు వెంకటయ్య, బిజెపి సీనియర్ నాయకులు దశయ్య, మల్లేష్, బీజేవైఎం వికారాబాద్ జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ అనిల్ కుమార్ రజక, బిజెపి యువ నాయకులు హరి ముదిరాజ్, సాయి కిరణ్, శివ కుమార్, సుదర్శన్ నరసింహ పాల్గొన్నారు.

# భానుడి భగభగ

ఉదయం 10 నుంచి దంచికొడుతున్న ఎండలు పెరుగుతాం అంటున్నారు వైద్య నిపుణులు అవసరమైతే తప్ప బయటకు ఆ వార్తన్ సూచిస్తున్నారు. పిల్లలు, వృద్ధుల పట్ల జాగ్ర ఎండకాలం ఎవరైనా సరే జాగ్రత్తగా ఇంచాల్సింది. ఇక చిన్నపిల్లల విషయంలో మరికొంత కేర్ తీసుకుంటే మంచిది అప్పుడే కర్నీతంగా క్రమం తప్పకుండా తల్లి పాలు ఇవ్వడం నటర్ వాతావారణంలో ఉష్ణోగ్రతలు పెరిగత పిల్లల బాడీ బెయ పెరుగుతుంటుంది. అంతే దాన్ని బుల్ ఉంటుంది. అందుకే పిల్లలకు వడదెబ్బ తగిలీ అవకాశాలం ఎక్కువగా కనిపిస్తుంటాయి. ఎండలో ఆడుకోవడం ద్వారాలెమటమానంలో సీరు బయటకుడు వెళ్లిపోతుంది. డాలతో శరీరానికి గురవుతారు. అరుకి వాతావరణం చల్లగా ఉండేటట్లు కుకోసం నాలుగు లీటర్ల వాటర్ తాగటం మంచిది బైల్ దుస్తులు ఎదురుకోవడం ఇక తగినంత శివ్వు చాలా మంది దీపాణేషన్ గురవుతుంబాదు వాడి నుంచి

**బయటపడాలంటే మంచినీళ్లు ఎక్కువగా**

గించడం తత్తమ వాళ్లు ఆటలో నదుంతో క్షపై పెద్దగా ధ్యాస ఉండదు. కానీ, పెద్దవాళ్లే వారి కంపెరుతూ మధ్యములో నీళ్లు తాగర్తి ముఖ్యంగా ఆరేళ్ల లోపు పిల్లర్స్ బాగా పెరిగితే ఫిల్స్ వచ్చేరాన్స్ ఎక్కువగా ఉటుంది. వృక్షణ విషయంలో కూడా చాలా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. ఎంద వోడికి వాళ్లు తొందరగా అలసిపోతాడు. కొన్ని సందర్భాల్లో తట్టుకోలేక ప్రాణాల కోల్పోతుంటారు. వైద్యులను సంప్రదించి ఆహర నియమాలతో పాటు బతరత్రా సూచనలు తిసుకోవడు బెటర్.

**చర్మ సంరక్షణ ఇలా..!**

ఇమ్మర్ దర్బం తొందరిగా ఎండ వేడికి గురువుతుంది. సూర్య నుంచి నిరంచనే అతిదీ బలోహిత కిరణాల పట్ల దర్భంపై ముడతలు ఏర్పిడే ప్రమారం ఉంది. దాంతో చర్మ సౌందర్యం దెబ్బతింటుంది. కొన్ని నిబ్బాలతో మాడుకోవచ్చు. కర్బం బాగా పొడిబారినప్పుడు పబ్బుతో ఎక్కువ కానీ వల్లనని బ్లోతో వీలైనన్ని సార్లు ముఖం కడుక్కుంది రాజాగా ఉంటుంది. అయితే అన్నింటికంటే ముందు నీళ్లు ఎక్కువగా లాగడు వెల్ల చిం లభించే పండ్లు తీసుకోవడం బెటర్. కీరలోని బీబీ మాల్, వ్యాకట్ లాంటి వచ్చి కూరగా కాదా తీసుకోవచ్చు కొబ్బరి బందాలు దు కూడా దర్మ సౌందర్యాన్ని కాపాడబాసికి దోహదపడతాయి.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి కాంగ్రెస్ పార్టీ మండల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీకాంత్



**మోమిన్పేట్ మార్చి 13 ప్రజా జ్యోతి:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా యూత్ మండల ప్రజలు నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీకాంత్ సూచించారు ఆదివారం ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన పురస్కరించుకొని గ్రామాలలో ప్రజలు యూత్ అధ్యక్షులు అభిమానులు కార్యకర్తలు అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని అన్నారు మండల యూత్ కార్యకర్తలకు అభిమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి

## మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి



**మోమిన్పేట్ మార్చి 13 ప్రజా జ్యోతి:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా యూత్ మండల ప్రజలు నిర్వహించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి సూచించారు ఆదివారం ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన పురస్కరించుకొని గ్రామాలలో ప్రజలు యూత్ అధ్యక్షులు అభిమానులు కార్యకర్తలు అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని అన్నారు మండల యూత్ కార్యకర్తలకు అభిమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు





## అన్నదానం మహాదానం

**యాలాల్ ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి:** అన్నదానం మహాదానం అన్న సూక్తి అక్షరాల నిజం చేస్తూ గత 25 సంవత్సరాలుగా మండల పరిధిలోని హాజీపూర్ గ్రామ సమీపంలోని భూకారం ఆంజనేయ స్వామి దేవాలయంలో జాతర ఉత్సవాలను పురస్కరించుకొని మాజీ ఎంపీపీ బాలేశ్వర గుప్తా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఆదివారం సహకారం ఆంజనేయస్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ తో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్ని దానాల్లో కంటే అన్నదానం మహా గొప్పది అన్నారు. భూకారం ఆంజనేయస్వామి దేవాలయం ఎంతో ప్రాశస్త్యాన్ని కలిగి ఉందన్నారు. కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా పేరిందిన ఈ దేవాలయం చాలా మహిమాన్వితమైనదని కొనియాడారు.

## పదవ తరగతి 1995-96 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సంఘం ఏర్పాటు

**-నూతన కార్యవర్గం ఎంపిక**



**పరిగి, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి):** పరిగి పట్టణము లోని జడ్పిహెచ్ఎస్ నెం.1 పాఠశాల 1995-96 బ్యాచ్ పూర్వ విద్యార్థులు నూతనంగా సంఘం ఏర్పాటు చేశారు. ఆదివారం పూర్వ విద్యార్థుల సమావేశంలో అధ్యక్షులు, ఉపాధ్యక్షులు తో పాటు కార్యవర్గం ను ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా పి. హన్మంత్ రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా మీర్ యూసుఫ్ అలి, ఉపాధ్యక్షులుగా డి. శ్రీనివాస్, టి శ్రీనివాస్ రెడ్డి, ఎ దయాకర్, బి జయరాం రెడ్డి, డి. లక్ష్మి నారాయణ, జలీల్ ను ఎంపిక చేశారు. ప్రధాన కార్యదర్శి గా జి. వెంకటేష్ గౌడ్, కోశాధికారి బి క్రిష్ణ, కార్యదర్శులు కే వెంకటేష్, ఎస్పి మోహన్, విజయ్ కృష్ణా రెడ్డి, పి తిరుమలేష్, కే. వెంకటరమణ, బి యాదయ్య, మసూద్ ను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు హన్మంత్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, గౌరవ అధ్యక్షులు మీర్ యూసుఫ్ అలీ మాట్లాడుతూ మా పదవ తరగతి పూర్వవిద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో పలు రకాల సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. చలివేంద్రం, రక్తదాన శిబిరం, పాఠశాలల్లో నోట్ నోట్ బుక్స్, పెన్నులు ఇవ్వడం జరిగిందన్నారు. భవిష్యత్తు లో కూడ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సమాజానికి సహాయసహకారాలు అందిస్తుందని తెలిపారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే సమానత్వానికి శాశ్వత ప్రేరణ






**మహాత్మా జ్యోతిరావు పూలే ఆదర్శప్రాయుడు**

**టీజీఐఐసీ చైర్మన్ నిర్మలాజగ్గారెడ్డి.**

**సంగారెడ్డి , ఏప్రిల్ 11 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** మహాత్మ జ్యోతిరావు పూలే సమానత్వానికి శాశ్వత ప్రేరణ అని అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే అందరికీ ఆదర్శప్రాయుడని ఆయన అనుసరించిన మార్గం అందరికీ ఆచరణీయమని టి.జి.ఐ.ఐ.సి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన జయంతోత్సవాలు ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థుల సంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈ సందర్భంగా చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ పూలే 199 వ జయంతి సందర్భంగా ఆయన త్యాగాలను, సమాజానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఒక సామాన్యుడిగా మొదలై ఒక సామాజిక ఉద్యమ కెరటంగా ఎదిగిన పూలే జీవితం అందరికీ ఆదర్శనీయమన్నారు. సామాజిక కార్యకర్తగా,వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సంఘ సంస్కర్త పూలే భావితరాలకు సైతం మార్గదర్శకుడని ఈ సందర్భంగా గుర్తు చేశారు.సమాజంలో వివక్షకు తావు లేదని, సమానత్వం ఉండాలని జీవితాంతం పోరాడిన మహనీయుడని కొనియాడారు. వెనుకబడిన వర్గాలు, దళిత జనోద్ధరణకు పూలే ఎంచుకున్న బాట, అనుసరించిన మార్గం సమాజ శ్రేయస్సు ను కాంక్షించే వారందరికీ స్ఫూర్తిగా నిలుస్తుంద న్నారు. జిల్లా అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావ్ పూలే 199 జయంతి ఉత్సవాలను జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించడం జరిగిందని అన్నారు . బడుగు బలహీన వర్గాలకు విద్యాపరంగా ఉపాధి పరంగా సమగ్ర అభివృద్ధిని అందించేందుకు మహాత్మ జ్యోతిరావ్ పూలే చేసిన కృషి వెలకట్టలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ సంక్షేమ అధికారి జగదీష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, ప్రజా సంఘాల నాయకులు బీరయ్య యాదవ్, కూన వేణు, మురళి కృష్ణ, అనంతయ్య, దుర్గ ప్రసాద్, రామారావు, మాణిక్యం, ముప్పారం ప్రకాష్, రమేష్ గౌడ్, ఆశన్న గౌడ్, ప్రభుగౌడ్ ప్రవీణ్ కుమార్ ,బాలు, మునిపల్లి సత్యనారాయణ ,రఘు ,అశోక్, విద్యార్థులు,వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## బిఆర్ఎస్ రజోత్సవం వాల్ పెయింట్

బొంరాస్ పెట్ ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి: బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తి కావడంతో వరంగల్ లో ఈనెల 27న సభను ఏర్పాటు చేసింది. సభను విజయవంతం చేయడానికి నియోజకవర్గ వ్యాప్తంగా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సమక్షంలో వివిధ పట్టణాలలో సభను విజయవంతం చేయడానికి ప్రజలు తరలిరావడం కోసం వాల్ పెయింట్ వేయించడం జరిగింది. అందులో భాగంగా సోషల్ మీడియా ఇన్చార్జి నెహ్రూ నాయక్ కూడా ఇందులో పాల్గొనడం జరిగింది.



## షిరిడి సాయిబాబా మందిరం వార్షికోత్సవంలో పాల్గొన్న మహేష్ రెడ్డి

**పరిగి, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) :** పరిగి పట్టణంలోని షిరిడి సాయిబాబా మందిరం వార్షికోత్సవంలో అలాగే పోల్కంపల్లి గ్రామంలో మల్లన్న స్వామి మందిర ప్రారంభోత్సవ కార్యక్రమంలో పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దోమ మాజీ జెడ్పిటిసి నాగిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, పోల్కంపల్లి మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, దోమ మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, శేఖర్ పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసానికి మరో సారి గడువు పెంచాలి

**బొంరాస్ పెట్ ఏప్రిల్ 13 ప్రజాజ్యోతి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి, దరఖాస్తులకు యువత మీ సేవ కేంద్రాల వద్ద గంటల కొద్ది వేచి ఉంటున్నారు గత నాలుగు రోజులుగా సర్వర్ డౌన్ ఉండటం తో ఇబ్బందులు పడుతున్నారు. సర్వర్ డౌన్ కారణంగా మీ సేవ కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు.ఆదాయం కుల సర్టిఫికెట్లకి రోజుల తరబడి వేచి చూసే పరిస్థితి ఏర్పడింది అని మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగి శెట్టి విజయ్ కుమార్ వాపోయారు.ఈ నెల 14 వరకు గడువు ఉండటం తో యువతి,యువకులు ఆందోళన చెందుతున్నారు.ప్రభుత్వం మరో సారి గడువు పెంచాలని కోరారు.